# బాధితులకు సత్వరమే న్యాయం జరగాలి




2లో...

కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
బుధవారం 21, ఫిబ్రవరి 2024 16 పేజీలు

## నేడే మహాఘట్టం..
# వనదేవతల రాక




2లో..

గద్దెలకు చేర్చేందుకు పయనమైన పూజారులు

కోట్లాది మంది భక్తులు దేవతల రాకకోసం ఎదురుచూపు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : మహాజాతర మొదలుకానుంది.. కోట్లాది మంది భక్తులు దేవతల రాకకోసం ఎదురుచూస్తున్నారు. నేడు మహాఘట్టం ప్రారంభం కానుంది. సమ్మక్క జగిత్యాల ప్రాంతంలోని పొలాస గ్రామానికి చెందినదని ఇప్పటికీ, గ్రామస్తులు, చెబుతుంటారు. తెలంగాణ రాష్ట్రంలో పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర 21 నుండి 24 వరకు నిర్వహిస్తున్నారు. అడవి తల్లులను దర్శించుకుంటే చాలు అంతా మంచే జరుగుతుందని భక్తుల విశ్వాసం.

## కాంగ్రెస్ పార్టీలో
# పెరుగుతున్న పోటీ

2లో...



సిట్టింగ్ ఎంపి చేరటంతో మారుతున్న సమీకరణాలు

గడ్డం వంశీ, ఆసంపల్లి శ్రీనివాస్ పైన అధిష్టానం ప్రత్యేక దృష్టి

మంథని – ప్రభాతవార్త: త్వరలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి (ఎస్సీ) రిజర్వు స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశించే వారి సంఖ్య చాంతాడులా పెరిగిపోయింది. పెద్దపల్లి ఎంపి టికెట్ తమకే దక్కుతుందని ఎవరికి వారు భావిస్తున్న తరుణంలో పెద్ద పల్లి సిట్టింగ్ ఎంపి బొర్లకుంట వెంకటేష్‌నేత బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరటంతో ఒక్కసారిగా అందరి సమీకరణాలు మారిపోయాయి. పెద్దపల్లి స్థానం నుండి మొదటి నుండి టికెట్ ఆశించిన గడ్డం వివేక్ వెంకటస్వామి అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఊహించని విధంగా చెన్నూరు అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్‌పార్టీ నుండి పోటీ చేసి విజయం సాధించారు.

## మంచి నీటి ఎద్దడికి నివారణ చర్యలు చేపట్టండి

అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

2లో...




జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : వచ్చే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. మంగళవారం ఐడివోసి సమావేశ మందిరంలో ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించిన అధికారులతో త్రాగునీరు, వైద్య ఆరోగ్యం, వ్యవసాయం, తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌తో కలిసి సమీక్షించారు.

## ప్రభుత్వ భూమి కబ్జా చేసిన
# మున్సిపల్ కౌన్సిలర్

ప్రజలు ప్రశ్నిస్తే ఇనుప రాడ్‌తో ముగ్గురిపై దాడి

ఇద్దరి పరిస్థితి విషమం.. కేసు నమోదు

కౌన్సిలర్ రవీందర్ అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపైననే ఉంటుంది. ఆ ఆస్తులపై కన్నేసిన జమ్మికుంట మున్సిపాలిటీలోని 3వ వార్డు కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ వాటర్ ట్యాంకు సమీపాన ఉన్న సర్వే నెంబర్ 422లో మంగళవారం ఎలాంటి అనుమతులు లేకుండా బోర్ వేయిస్తున్నాడు.



2లో..

## కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న పోటీ

మొదటి పేజి తురువాయి..

పెద్దపల్లి స్థానం నుండి మొదటి నుండి టికెట్ ఆశించిన గడ్డం వివేక్ వెంకటస్వామి అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఊహించని విధంగా చెన్నూరు అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్‌పార్టీ నుండి పోటీ చేసి విజయం సాధించారు. కాగా అసెంబ్లీ టికెట్ సమయంలోనే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుండి పెద్దపల్లి పార్లమెంటు టికెట్ తన కుమారుడు వంశీకృష్ణకు ఇవ్వాలని మాట తీసుకుని అసెంబ్లీకి పోటీచేసినట్లు తెలిసింది. రాష్ట్రమంత్రి వర్గంలో స్థానాన్ని కూడ తన తనయుడికి పార్లమెంటు టికెట్ కోసం వదిలిపెట్టుకున్నాడని ప్రచారం సాగుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అదికారంలో ఉండటంతో పాటు వివేక్ వెంకటస్వామి ఆర్థికంగా కూడ గట్టిగా ఉండటంతో గెలుపు నల్లేరుపైన నడకలా ఉంటుందని పార్టీ అధిష్టానం భావిస్తుంది. ఇదే తరుణంలో ఊహించని విధంగా మాజీ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ చెలిమెల సుగుణకుమారితో పాటు మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యాపారవేత్త ఆసంపల్లి శ్రీనివాస్ కూడ పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి టికెట్ ఆశిస్తూ ధరఖాస్తు చేసుకోవటంతో పెద్దపల్లి ఎంపి టికెట్ కాంగ్రెస్ పార్టీలో పోటీ పెరిగిపోయింది. వివేక్ వెంకటస్వామి మాల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావటం ఆసంపల్లి శ్రీనివాస్, సుగుణ కుమారి మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు కావటంతో అదిష్టానం బలా బలాలను సమీకరణ చేస్తుంది. ఈ నేపథ్యంలోనే ఢీల్లీలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అద్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో సిట్టింగ్ ఎంపి వెంకటేష్‌నేత కాంగ్రెస్‌పార్టీలో చేరటంతో పెద్దపల్లి ఎంపి టికెట్ రసవత్తంగా మారింది. గడ్డం వంశీకృష్ణ, ఆసంపల్లి శ్రీనివాస్, వెంకటేష్‌నేత, సుగుణాకుమారి లో ఎవరికి టికెట్ దక్కుతుందోనని కాంగ్రెస్ శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సిట్టింగ్ ఎంపి వెంకటేశ్‌నేతపైన నియోజకవర్గంలోని ప్రజల్లో కొంత అసంతృప్తి ఉండగా సుగుణకుమారి ఎంపి పదవి అయిపోయిన తరువాత నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో లేకుండా విదేశాల్లో ఉండి మళ్లీ ఎన్నికల సమయంలో వచ్చి టికెట్‌కోసం ధరఖాస్తు చేసుకుందనే ప్రచారం సాగుతుంది. ఇక గడ్డం వివేక్ ఎంపిగా ఉన్న సమయంలోను అదేవిధంగా ఎంపిగా లేకున్నాను ఇతర పార్టీలో ఉన్నను పెద్దపల్లి నియోజవర్గం ప్రజలకు అందుబాటులో ఉండటంతో పాటు అతని తనయుడు గడ్డం వంశీకృష్ణ రాజకీయాలకు కొత్త కావటంతో అతనిపైన ఏలాంటి ఆరోపణలు కాని వ్యతిరేకత కాని లేవు. అదేవిధంగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆసంపల్లి శ్రీనివాస్ వ్యాపారవేత్త కావటంతోపాటు కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గానికి సన్నిహితునిగా పేరుంది. శ్రీనివాస్ కుటుంబ నేపథ్యం పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని గోదావరిఖని ప్రాంతం కావటంతో పాటు అతని తండ్రి సింగరేణి ఉద్యోగి కావటం ఆయన కలసి వచ్చే అంశంగా మారింది. ప్రస్తుత్తం పెద్దపల్లి పార్లమెంటు టికెట్ ఆశించే వారెవరూ కూడ స్తానికులు కాకపోవటం కూడ శ్రీనివాస్‌కు అనుకూలంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా ఏఐసిసి కార్యదర్శి రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు ఆశీస్సులు శ్రీనివాస్‌కు పుష్కలంగా ఉన్నాయి. వీటన్నింటిని పరిగణంలోకి తీసుకుని ప్రతిపక్ష పార్టీలనుండి నిలబెట్టే అభ్యర్థులు స్థితిగతులను పరిశీలించి టికెట్ కేటాయించే విధంగా వేచిచూస్తుంది. అదేవిధంగా పెద్దపల్లి పార్లమెంటు టికెట్ కాంగ్రెస్ పార్టీకాని బిఆర్‌ఎస్ పార్టీ స్తానికంగా ఉండే మాదిగ అభ్యర్థికి కేటాయిస్తే మాదిగ జెఏసి ఆధ్వర్యంలో దగ్గరుండి గెలిపించుకుంటామని వారు బహిరంగంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఏది ఏమైన సిట్టింగ్ ఎంపి వెంకటేష్ నేత, మాల సామాజిక వర్గానికి చెందిన గడ్డం వంశీకృష్ణ, మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆసంపల్లి శ్రీనివాస్‌లో ఎవరికి టికెట్ దక్కుతుందో ఎవరి అభ్యర్థిత్వానికి అధిష్టానం ఆమోదముద్ర వేస్తుందో వేచిచూడాలి.

## మంచి నీటి ఎద్దడికి నివారణ చర్యలు చేపట్టండి

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో నియోజకవర్గంలోని పట్టణ,గ్రామీణ ప్రజలకు త్రాగునీటి ఎద్దడి సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికలతో నీటి సరఫరా అందించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత మున్సిపల్,మిషన్ భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఏయే ప్రాంతాల్లో నీటి సమస్యలు ఉంటుందో ఆయ ప్రాంతాల్లో అవసరమైన బోరుబావులు అద్దెపై ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.మిషన్ భగీరథ పైపులైన్ లీకేజిలను సవరించుకుంటూ ప్రతి ఇంటికి నీటి సరఫరా జరిగే విధంగా చూడాలని అన్నారు.బల్క్ నీటిని ఆయా ట్యాంకులకు చేరే విధంగా ఏర్పాట్లు చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.పట్టణం,గ్రామీణ ప్రాంతాల్లో బోర్లకు మరమ్మత్తులు చేయించాలని అవసరమైన పక్షంలో త్రాగునీటిని ఆయా బోర్ల నుండి సరఫరా చేసుకునేందుకు మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో 78 గ్రామాలకు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతున్నట్లు స్థానిక ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యపై కలెక్టర్ స్పందించి ఆయా ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరా జరిగే విధంగా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.మిడ్ మానేరు,ఎస్సారెస్పీల నుండి సరఫరా అయ్యే త్రాగునీటికి ఆయా సోర్స్‌లలో నీటి సామర్థ్యాన్ని మెయింటేన్ చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.వచ్చే వేసవి కాలం నాటికి కావాల్సిన నీటిని లెక్కిస్తూ సోర్స్ సామర్థ్యాన్ని నిల్వ చేయాలని అన్నారు.అనంతరం వైద్య ఆరోగ్యంపై సమీక్షిస్తూ ధర్మపురి కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు.30 పడకలు గల ఆసుపత్రిలో 12 మంది డాక్టర్లు డిప్యూటేషన్‌పై పనిచేస్తున్నారని,ఇంకా సివిల్ పనులు నిర్వహిస్తున్నట్లు అవసరమైన ఎక్విప్ మెంట్ కోసం కమీషనర్ కార్యాలయంకు లేఖలు రాయడం జరిగిందని జిల్లా ప్రధాన ఆసుపత్రి వైద్యురాలు సుదీక్షణ వివరించగా,ఎక్విప్ మెంట్ సంబంధించిన లేఖలు తమకు అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.50 పడకలు గత మాతా శిశు ఆసుపత్రి భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని,బిల్లులు చెల్లింపులు కావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న మెడికల్ ఆఫీసర్ల పోస్టులను భర్తీకోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.కొత్తగా మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి అవసరమైన భూమి కేటాయించడం జరుగుతుందని తెలిపారు.సబ్ సెంటర్ల భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.లోక్ సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోగా నిర్మాణ పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఆసుపత్రులకు కావాల్సిన ఎక్విప్‌మెంట్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,సబ్ సెంటర్లు,పల్లె దావాఖాన,బస్తీ దవాఖానకు కావాల్సిన పరికరాలు,ప్రహారీ గోడ నిర్మాణ పనులకు అవసరమైన పనులను ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ప్రారంభించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర్,వివిధ శాఖల జిల్లా అధికారులు,ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడివోలు స్థానిక ప్రజాప్రతినిధులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వరమే న్యాయం జరగాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- విజిలెన్స్ అండ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సమావేశం
- సిపి అభిషేక్ మహంతి హాజరు



**కరీంనగర్, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో విజిలెన్స్ అండ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరు నిర్వహించారు. దీనికి పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతితో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పోలీస్ అధికారులు నిష్పక్షపాతంగా దర్యాప్తు జరపాలని పేర్కొన్నారు. న్యాయపరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, తద్వారా నిందితులపై చర్యలు తీసుకొని బాధితులకు అండగా నిలవాలని తెలిపారు. తప్పుడు కేసలును ప్రోత్సహించవద్దని, ఒకటికి రెండుసార్లు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అన్ని గ్రామాల్లో సివిల్ రైటన్స్ డే నెలలో ఒక రోజు సక్రమంగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. కరీంనగర్ జిల్లాకు మంచి పేరు ఉందని, ఈ పేరును ఇలాగే నిలబెట్టేందుకు అందరూ సహకరించాలని తెలిపారు. పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు చట్ట ప్రకారం నడుచుకోవాలని, అట్రాసిటీ కేసులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడూ విచారణ చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పలు అంశాలను కలెక్టర్ సిపి దృష్టికి తీసుకొచ్చారు. కేసులను త్వరగా దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పరిహారం తొందరగా అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీఓ కే.మహేశ్వర్, సోషల్ వెల్ఫేర్ డిడి నతానియల్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆంజనేయులు, మేడి మహేష్, రవి నాయక్, నర్సింగ్‌బాబు, కరీంనగర్ టౌన్ ఏసీపీ నరేందర్, కరీంనగర్ రూరల్ ఏసిపి వెంకటరమణ, హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జి, డిసిఆర్బి ఎస్ఐ నరేష్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ భూమి కబ్జా చేసిన మున్సిపల్ కౌన్సిలర్


మొదటి పేజి తురువాయి..

అది గమనించిన ఇదే వార్డుకు చెందిన మర్రి మల్లయ్య, కొలగాని రాజు, మేడిపల్లి రమేష్‌లు అక్కడకు వెళ్లి కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్‌ను ప్రభుత్వ భూమిలో ఎందుకు బోర్ వేస్తున్నావంటూ ప్రశ్నించిన పాపానికి ఇనుప రాడ్‌తో ఒక్కసారిగా ముగ్గురిపై విరుచుకుపడి, వారి తలలు పగులగొట్టాడు. ఎంత అడ్డుకున్న రవీందర్ చేతిలో ఇనుపరాడ్ ఉండడంతో అతనిని వారించడం కష్టసాధ్యమైంది. మర్రి మల్లయ్యకు తీవ్రంగా తల పగిలి రక్తస్రావం కావడంతో జమ్మికుంటలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మిగతా ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ విషయం జమ్మికుంట పట్టణంలో దావనంగా వ్యాపించింది. సోషల్ మీడియాలో రాడ్‌తో దాడి చేస్తున్న దృశ్యాలు తెలంగాణ రాష్ట్రాన్ని చుట్టముట్టాయి. మర్రి మల్లయ్య భార్య మర్రి రజిత ఫిర్యాదు మేరకు జమ్మికుంట పోలీసులు కేసు నమోదు చేసారు. సంఘటన విషయాలు తెలుసుకున్న హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్‌జీ, జమ్మికుంట సిఐ వరంగంటి రవిలు సంఘటన స్థలానికి చేరుకుని పూర్వపరాలు తెలుసుకున్నారు. రవీందర్‌పై ఐపిసి 307, 506 సెక్షన్‌ల కింద క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు సిఐ రవి తెలిపారు. రవీందర్‌ను అరెస్టు చేసి, హుజురాబాద్ కోర్టుకు తరలించినట్లు సిఐ రవి విలేకరులకు తెలిపారు.

**ఆసుపత్రిలో గాయాలపాలైన ముగ్గురిని పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి...** జమ్మికుంట మున్సిపాలిటీలో వార్డు కౌన్సిలర్‌గా కొనసాగుతున్న మేడిపల్లి రవీందర్ కాంగ్రెస్ పార్టీ నేతల బలం చూసుకుని ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని, ప్రజలు ప్రశ్నించడంతో బిఆర్‌ఎస్ నేతలపై ఇనుప రాడ్‌తో దాడి చేయడాన్ని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావులు తీవ్రంగా ఖండించారు. జమ్మికుంట పట్టణంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మర్రి మల్లయ్య, కొలగాని రాజు, మేడిపల్లి రమేష్‌లను పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించారు. చట్టాన్ని చేతిలోకి తీసుకుని హత్యయత్నానికి పాల్పడిన కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్‌ను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని, తప్పుడు కాగితాలు సృష్టించుకుంటూ రవీందర్ ఇంత కాలంగా అమ్మిన ప్లాట్ల చిట్టాపై ఆర్డివో చేత న్యాయ విచారణ జరిపించాలని కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. ఆయన వెంట సింగిల్ విండో చైర్మన్ జెసిబి సంపత్, రాష్ట్ర బిఆర్‌ఎస్ నాయకులు బండ శ్రీనివాస్, దేశిని కోటిలతో పాటు పలువురు బిఆర్‌ఎస్ నేతలు ఉన్నారు.

**ప్రజలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..** దోషులెవరైన చట్టం దృష్టిలో శిక్ష తప్పదు... కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్.. జమ్మికుంట పట్టణంలోని మున్సిపల్ 3వ వార్డులో వార్డు కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ ప్రజలపై ఇనుపరాడ్‌తో దాడి చేయడాన్ని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ తీవ్రంగా ఖండించారు. తప్పు ఎవరు చేసిన చట్టం దృష్టిలో అది తప్పేనని అన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా పోలీసులు సమగ్ర న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ప్రణవ్‌బాబు పోలీసులకు విజ్ఞప్తి చేసారు. కొంత మంది రాజకీయ పార్టీ నేతలు రాజకీయంగా లబ్దిపొందేందుకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌పై బురద చల్లేందుకు బదనం చేయడానికి సోషల్ మీడియాలో తప్పుడు వీడియోలు ప్రచార చేస్తున్నారని, అలాంటి అసత్య ప్రచారాలపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. తీవ్రంగా గాయపడిన మర్రి మల్లయ్యను ప్రణవ్‌బాబు, ఫోన్‌లో స్వయంగా మాట్లాడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు విజ్ఞప్తి చేసారు. అనంతరం గాయాలపాలైన వారిని కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, సలీం, రమేష్, సజ్జులు పరామర్శించారు.





## నేడే మహాఘట్టం.. దేవతల రాక

మొదటి పేజి తురువాయి..

గిరిజనులు సమ్మక్క కోసం అడవి అంతా గాలించగా నాగ వృక్షం నీడలో ఉన్న పాము పుట్ట దగ్గర పసుపు కుంకుమల భరిణ కనిపించింది. గిరిజనులు ఈ భరిణను సమ్మక్కగా భావించి తమ కోసం ప్రాణాలు అర్పించిన వారిని స్మరించుకుంటూ జాతర చేసుకుంటున్నారు.మేడారం జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు చేస్తారు.ఈ తరువాత సమ్మక్క సారలమ్మ మహాజాతరలో పాల్గొని పూజలు చేస్తారు.రెండేళ్లకోసారి నాలుగు రోజుల పాటు ఈ మహా జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతుంది.ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ గిరిజన జాతరగా పేరు గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ మహాజాతరకు ఆరు వేల ప్రత్యేక ఆర్టీసి బస్సులు ఏర్పాటు చేసినట్లు మేడారం జాతర కోసం ప్రత్యేకంగా 60 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసిన బస్టాండ్ ఏర్పాటుచేసి ప్రారంభోత్సవంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొని ప్రారంభించారు. అంతే కాకుండా భక్తుల కోసం 30 ప్రత్యేక రైళ్లు,ప్రత్యేక,హెలికాప్టర్ సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సమ్మక్క సారలమ్మ జాతరకు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి అధికసంఖ్యలో లక్షలలో భక్తులు వస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు ఐఎఎస్ అధికారులతో పాటు,ప్రత్యేక రవాణా సౌకర్యంతో పాటు,మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు.కాగా ఇప్పటికే లక్షలలో భక్తులు మేడారం జాతరకు తరలివెళుతూ సమ్మక్క సారలమ్మ దైవదర్శనం చేసుకుంటున్నారు. దేవతల దీవెనల కోసం కొలువులో ఉన్న పూజార్లతో ఆగమనమై సాయంత్రానికి మేడారం చేరుకోనున్నారు. పగిడిద్దరాజుకు ఆ గ్రామస్తులు పూర్వకాలం నుండి మొక్కులు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. అక్కడి నుండి 5 -6 గంటల సమయంలో సమ్మక్క గుడికి చేరుతారు. ఎదుర్కోలు జరిగిన తరువాత గద్దెలపై ప్రతిష్ట చేయనున్నారు. ఇదే క్రమంలో కన్నెపెల్లి నుండి సారలమ్మను ప్రత్యేక బందోబస్తు నడుమ సాయంత్రం ఆరు గంటలకు పయమై 8 గంటలకు మేడారం చేరుకుంటుంది. ఈ ముగ్గురు దేవతలు ఆగమనం చేసి గద్దెలపై ప్రతిష్ట జరుగుతుంది. దేవతల కోసం ఎదురుచూసిన లక్షలాది మంది భక్తులు మొక్కులు సమర్పిస్తారు.

# సంతాన నాగలక్ష్మి దేవత ప్రతిష్టకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
జగిత్యాల పట్టణ కొత్తవాడలోని సంతాన నాగలక్ష్మి తల్లి దేవత ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి రావాలని ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసిన కొత్తవాడ మున్నూరుకాపు సంఘ పెద్దలు,బిఆర్ఎస్ నాయకులు,కూతురు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం



త్రిపురారం,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:
మండలంలోని కంపసాగర్ పరిధిలోని కోమటిగూడెం గ్రామానికి చెందిన ఆలంపల్లి నాగయ్య పూరిల్లు సోమవారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధం అయినట్లు బాధితులు తెలిపారు. చుట్టుపక్కలవారు మంటలను ఆర్పినట్లు తెలిపారు.ఏఆర్ఐ వంగూరిరూన్సీ ఘటనాస్థలానికి చెరుకుని పంచనామా నిర్వహించారు.బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం:కంపసాగర్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన బాధిత కుటుంబానికి కంపసాగర్ గ్రామానికి చెందిన కొండ భాస్కర్ 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్నిఅందజేశారు.ఆయన వెంట జొన్నలగడ్డ రమేష్, శ్రీనివాస్,కోటయ్య,కోటేష్, కృష్ణయ్య,మధు,సైదులు,తదితరులు ఉన్నారు.

## తెగిపడిన కరెంటు వైరు, తృటిలో తప్పిన ప్రమాదం

మోతె,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:
లో వోల్టేజి కారణంగా మండల పరిధిలోని రాఘవపురం క్రాస్‌రోడ్డు వద్ద జనావాసాల మధ్య కరెంటు వైరు తెగిపడటంతో తృటిలో ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం గ్రామంలో జనాలు సంచరిస్తున్న సమయంలో విద్యుత్ వైరు తెగిపడింది.అదృష్టవశాత్తు ఆసమయంలోఎవరూ అక్కడ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.
తక్షణమే కాలిపోయి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్,తెగిన వైరు తీసివేసి కొత్తది ఏర్పాటు చేయాలని,మరోసారి ఇలాంటి ఘటనలు జరుగకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

మోతె,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:
మండల పరిధిలోని మామిల్లగూడెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం నిధులనుండి 13 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎంపిడివో ,ఎస్ఐలను సన్మానించిన లింగంపల్లి నాయకులు



నూతనకల్,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:
మండల అభివృద్ధి అధికారి సునీత, మండల ఎస్ఐ జూకూరి సైదులులను మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గోరుగంటి ఉషా రామ్‌కిషన్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల పాపయ్యలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి,అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ లావణ్య, నాయకులు వేల్పుల వెంకన్న, దేశవంగు మురళి, నాగరాజు, ఎల్లయ్య, బొద్దని రమణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గరిడేపల్లి ఎస్ఐకి గాయాలు

పెన్‌పహాడ్,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:
రోడ్డు ప్రమాదంలో గరిడేపల్లి ఎస్ఐ ఈట సైదులుకు గాయాలైన సంఘటన మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామ శివారులో మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఈట సైదులు సోమవారం రాత్రి విధులు ముగించుకుని సూర్యాపేట తన నివాసానికి కారులో బయలుదేరగా, తెల్లవారుజామున 5గంటలకు పొగ మంచు కమ్మి ఉండటంతో రోడ్డు సరిగా కనిపించక, అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. దీంతో ఎస్ఐ సైదులుకు స్వల్ప గాయాలు అయ్యాయి.ఈ ఘటనలో ఎస్ఐతోపాటు డ్రైవర్ ఓంకార్ కూడా ఉన్నారు. చికిత్స నిమిత్తం సూర్యాపేట ఆసుపత్రికి తరలించారు.

## గ్రామ పంచాయతీలను తనిఖీ చేసిన ఎంపిడివో సునీత



నూతనకల్,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:
మండల పరిధిలోని దిర్శనపల్లి ,పెద్దనెమిల ,బికుమల్ల గ్రామ పంచాతీలను మండల అభివృద్ధి అధికారిణి పి.సునీత మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆయా గ్రామాలలోని నర్సరీలను,స్మశాన వాటికలు,పల్లె ప్రకృతివనాలను సందర్శించారు. అనంతరం పెద్ద నెమిల పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీరాములు,మాజీ సర్పంచ్ మరాటి రామస్వామి, పంచాయతీ కార్యదర్శి వినోద,పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ, వెంకయ్య, ఉమారాణి, ఎఫ్ఏ కళ్యాణి, వనసేవక్ వెంకన్న, గ్రామ పంచాయతీ సిబ్బంది గద్దం వెంకన్న , వెంపటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :
జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం వడ్డెర కాలనీ గ్రామానికి చెందిన దండుగుల ప్రమీల కొడుకు ఇటీవల అనారోగ్యంతో మరణించగా,గ్రామానికి చెందిన గండికోట అక్షయకు,శివరాత్రి గంగరాజాలంకు ఇటీవల శస్త్ర చికిత్స కాగా వారిని పరామర్శించి,అంతర్గం గ్రామానికి చెందిన తన్నీరు నగేష్ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్.నాచుపల్లి గ్రామానికి చెందిన ఎస్సై మనోహర్ రావు,తండ్రి ఇటీవల మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.

## ఎండపల్లి మండలంలోని సూరారం గ్రామంలో కరెంటు షాక్‌తో వ్యక్తి మృతి



ఎండపల్లి,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని సూరారం గ్రామంలో మృతుడు చెల్పూరి రాజేశం (53) సూరారం గ్రామ శివారులోని తనకున్న వ్యవసాయ భూమిలో 5 ఎకరాలు వరి పొలం ఒక ఎకరం మక్క పంట వేసినాడు.అడవి పందుల కావలి కోసం కరెంటు వైరు మర్చినారు.కాగా అదే కరెంటు వైరు తగిలి మరణించాడు.మృతుడి బ్యార ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జూనియర్ కళాశాలలో క్రీడా సాంస్కృతిక దినోత్సవం



గొల్లపల్లి,ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో క్రీడా సాంస్కృతిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా స్థానిక ఎస్సై చిర సతీష్,లీడ్ ఇండియా ఆర్గనైజర్ తాడూరి శ్రీనివాసచారి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులను గౌరవించాలని,డ్రగ్స్ మాధక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ప్రతి విద్యార్థి లక్ష్యసాధనతో ముందుకు వెళ్లాలని ఏకాగ్రతతో చదవాలన్నారు.మంచి మార్కులు సాధించాలని ప్రిన్సిపల్ మల్లయ్య అన్నారు.అనంతరం క్రీడల్లో విజయం సాదించిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బాలరాజు,మూడపల్లి తిరుపతి,కాశెట్టి తిరుపతి,శ్రీనివాస్,సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి, మౌళిక సదుపాయాల కల్పన ప్రభుత్వ ధ్యేయం

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**మల్యాల, ప్రభాత వార్త:**
రాజకీయాలకతీతంగా గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మంగళవారం ఆయన మల్యాల మండలంలో 18 గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసి రూ. 1.50 కోట్లతో చేపడుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు స్థానికులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలకు జవాబుదారిగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, గ్రామాలలో మౌళిక వసతుల కల్పతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంకు తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మాజీ ఎంపిపి ఆదిరెడ్డి, చొప్పదండి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, మండల శాఖ అధ్యక్షులు నేరెళ్ళ సతీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కటకం వినయ్, నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసి రవళి వంశీధర్, మాజీ సర్పంచులు కట్కూరి తిరుపతి, ముత్యాల నరసింహా రెడ్డి, సంత ప్రకాష్ రెడ్డి, గడికొప్పుల రమేష్, రాసమల్ల హరీష్, నాయకులు శనిగరపు తిరుపతి, నక్క అనిల్, తాళ్ల హరినాథ్, రామాంజనేయులు, లక్ష్మణ చారి, వెల్మ లక్ష్మారెడ్డి, కృష్ణారెడ్డి, మ్యాక



సాయి తో పాటు ఎంపిడివో స్వాతి, ఎంపివో వాసవి, మండల ఇంజనీరింగ్ అధికారులు జ్ఞానేశ్వర్, ఇబ్రహీం, మల్యాల ఈఓ రవీందర్ పాల్గొన్నారు.

# సీనియర్ సిటీజన్లకు టాస్కా అండ



**కోరుట్ల, ప్రభాతవార్త**
సీనియర్ సిటీజన్లకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టాస్కా) అండగా ఉంటుందని అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ అన్నారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ కౌన్సిలింగ్ కేంద్ర కార్యాలయంలో డివిజన్ శాఖ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధులను విస్మరిస్తే వారు శిక్షారు ్హలేనన్నారు. వయోవృద్ధులకు కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు, కాన్సిలియేషన్ అధికారులు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్‌మోహన్, ఎస్.లక్ష్మీనారాయణ, ఎండి.సైఫొద్దీన్ చేస్తున్న ౖ సేవలు అభినందనీయమన్నారు. కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఆధ్వర్యంలో కోరుట్ల ఆర్డీఓ ట్రిబ్యునల్ చైరె ్మన్ సోమ రాజేశ్వర్, సీనియర్ సిటిజన్స్ కేసులను సత్వరం పరిష్కరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టాస్కా ఆధ్వర్యంలో ము ద్రించిన 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టాస్కా జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ ్యక్షుడు పిసి.హన్మంత్‌రెడ్డి, యాకూబ్, డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్‌మోహన్, కోశాధికారి లక్ష్మీనాం ాయణ, ఉపాధ్యక్షుడు సైఫొద్దీన్, కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండలాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరేణుక ఎల్లమ్మ బోనాలు




**రాయికల్, ప్రభాతవార్త**
మండలంలోని కిష్టంపేట్ గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, పట్నాలు చేపట్టారు. ఈ వేడుకల్లో పట్టభద్రుల ఎమె ్మల్సీ జీవన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయం పక్షాన జీవన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్థులు, మహిళలు, గౌడ కులస్థులు పాల్గొన్నారు.

## నూతన కమీషనర్‌కు సన్మానం

**కోరుట్ల, ప్రభాతవార్త**
కోరుట్ల మున్సిపల్ కమీషనర్‌గా బట్టు తిరుపతి ఇటీవల బాధ్యతలు స్వీకరించగా, వారిని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని పలు విభాగాల్లో పని చేసిన అనుభవాలతో పట్టణాన్ని శుభ్రంగా తీర్చిదిద్దాలని, అక్రమ నిర్మాణాలపై కొరడా జులుపించాలన్నారు. రాష్ట్రంలోనే కోరుట్లను ప్రప్రథమ స్థానంలో నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, అంబేడ్కర్ యువజన సంఘ అధ్యక్షుడు శనిగారపు రాజేష్, ఉపాధ్యక్షుడు నరేష్, కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి చిట్యాల ప్రభాకర్, నాయకులు లచ్చయ్య, రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల సమస్యలను తీర్చాలి

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక బడ్జెట్ సమావేశంలో భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ మాడవేని నరేష్ పలు సమస్యలపై ఎమె ్మల్యే సంజయ్‌కుమార్, కోరుట్ల మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, కమీషనర్ తిరుపతిలకు వినతి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని మంచినీటి కొరత ఎక్కువగా ఉందని, మిషన్ భగీరథ నీళ్లపై ఆధారపడకుండా కోరుట్ల వాగు నుండి నీటిని అందించాలన్నారు. గతంలో విడుదలైన రూ. 50కోట్ల నిధుల నుండి రూ.13కోట్లు మిగులు బడ్జెట్ ఉండడం వల్ల రూ. 13కోట్ల బడ్జెట్‌ను అభివృద్ధి చెందని వార్డులకు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మధ్య జరుగుతున్న చర్చల వల్ల పనులన్నీ ఆగిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ పెండెం గణేష్, రుద్ర సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి వినతి



**కోరుట్ల, ప్రభాతవార్త**
అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించా లని కోరుతూ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షు రాలు మేకల సాయిఈశ్వరి ఆధ్వర్యంలో అంగన ్‌వాడీలు ప్రభుత్వ విప్, ఎమె ్మల్యే ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల ఒకటవ తేదినా జీతాలు, సమ్మెకాలం జీతం, రిటైర్మెంట్ బెన్ఫిట్స్, జీతాల పెంపు, వేసవి సెలవుల వంటి సమస్యలు పరిష్కరించాలని కోరామన్నారు. స ్పందించిన ఆది శ్రీనివాస్ అసెంబ్లీలో చర్చించి ముఖ ్యమంత్రి, మంత్రి సీతక్కతో సంప్రదించి సమస్యలను వివరిస్తామని తెలిపారు. అంగన్‌వాడీలు చందన, పద్మ, శ్యామల పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## 5అంశాలతో అదనపు భారం

### పోడియం వద్ద కౌన్సిలర్ల నిరసన



**కోరుట్ల, ప్రభాతవార్త**
పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బడ్జెట్ సమావేశం మంగళవారం జరుగగా, ఈ సమావేశంలో 5అంశాలు అభ్యంతరంగా ఉన్నాయని, అదనపు భారం పడుతుందని, అట్టి అంశాలను రద్దు చేయాలని కోరుతూ కౌన్సిలర్లు ఆడెపు కమల, ఎంబేరి నాగభూషణం, శీలం జయలక్ష్మీ, తిరుమల వసంత, నాజియా, లోకిని వెంకటేష్, సంగ మాలతిలు పోడియం ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశంలో 4, 6, 10, 12, టేబుల్ ఎజెండా అంశం 1తో కలుపుకోని ఐదు అంశాలు జనరల్ ఫండ్ నుండి రూ. 5కోట్ల అదనపు భారం పడుతుందన్నారు. మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు 3నెలల నుండి ఇవ్వడం లేదని, ఈ అంశాలను రద్దు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కల్వకుంట్ల సం జయ్, కమీషనర్‌కు వినతి చేశారు.

## శ్రీ భూనీళాసమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**
మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో శ్రీవెంకటేశ్వరస్వామి త్రయాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ భూనీళాసమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి కళ్యాణాన్ని వేద మంత్రాలతో అర్చకులు కన్నుల పండుగగ జరిపించారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెష్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కళ్యాణంలో పాల్గొని అలయంలో ప్రత్యే పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటి సభ్యులు, భక్తులు నాయకులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను పరిశీలించిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**
మండలంలోని అయిలాపూర్, పైడిమడుగు, జోగిన్‌పల్లి గ్రామాలల్లో సిసి రోడ్డు పనులను కాంగ్రెష్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరిశీలించారు. జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కోంతం రాజు, కాంగ్రెస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్‌రెడ్డి, పన్నాల అంజిరెడ్డి, సంజీవ్‌రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు పెరుమండ్ల సత్యనారాయణ, తాటికొండ బాబు, గ్రామశాఖ అధ్యక్షుడు సహదేవ్, గ్రామ యూత్ అధ్యక్షుడు తేలు రాజ్ కుమార్, పైడిమడుగు గ్రామశాఖ అధ్యక్షుడు జనార్ధన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మ్యాకల రాకేష్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# నల్లగొండ లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**ఆలయ ప్రాంగణంలో సమస్యలు తిష్ట**

**మూడ్రోజుల పాటుకొనసాగనున్న ఉత్సవాలు**

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**

కోరిన కోరికలు తీర్చుతూ భక్తులకు కొంగు బంగారంగా విరజిల్లుతున్న నల్లగొండ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం నుండి మూడ్రోజుల పాటు కొనసాగనున్నాయి.మాఘశుద్ధ పౌర్ణమి పురస్కరించుకొని మొదలయ్యే ఉత్సవాలు ఈనెల 24వ రథోత్సవంతో ముగియనున్నాయి.ప్రతిఏటా నిర్వహించే ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచే కాక పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. కొడిమ్యాల మండలంలోని నల్లగొండలో వెలిసిన లక్ష్మి సమేత నరసింహ స్వామి దేవాలయానికి ఘనమైన చరిత్ర ఉందని పురాణాలు చెబుతున్నాయి.

**సమస్యల తిష్ట..**

లక్షలాది మంది భక్తులు తరలివచ్చే నల్లగొండ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి.నాలుగు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు భక్తులకు తాగునీటి సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి తలెత్తింది.ఆలయ ప్రాంగణంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.ఆలయ పరిసరాల్లో దుర్గంధం వెదజల్లుతుండడంతో మరుగుదొడ్ల పార్క్ పార్కింగ్,పారిశుద్ధ్యం, ఘాట్‌రోడ్, మద్య విక్రయాలు వంటి సమస్యలపై అధికారులు దృష్టి సారించి పరిష్కరించాలని భక్తులు కోరుతున్నారు. మరోవైపు పెద్ద ఎత్తున వచ్చే భక్తుల కోసం పార్కింగ్ సమస్య,చలువ పందిళ్ల ఇప్పటికీ ఏర్పాటు చేయలేదు.ఆలయ వర్షానల్‌లో మరుగుదొడ్ల నిర్వహణ లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి.దీంతో ఆలయ దర్శనానికి వంట చేసుకొని నిద్ర చేయడానికి వచ్చే భక్తులు మహిళలు అవస్థలు పడుతున్నారు బ్రహ్మోత్సవ సమయంలో కనీసం తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయడం లేదని తడుకలు వేసి వదిలేస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆలయ సమీపంలోని ప్రైవేట్ పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసి అడ్డుగోలుగా డబ్బులు వసూలు చేస్తున్నారు. దీనిపై పోలీసులు ప్రత్యేకత దృష్టి సాధించి పార్కింగ్ ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.ఆలయ సమీపంలో జాతర సమయంలో మద్యం అమ్మకాలు జోరుగా



సాగుతాయి.పోలీసులు వీటిపై దృష్టి సారించి మద్యం దుకాణాలను నియంత్రించాల చర్య తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.ఏది ఏమైనా కొత్తగా ఏర్పాటు అయిన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

## అన్ని సౌకర్యాలు కల్పిస్తాం : అనూష ఆలయ ఈవో

బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తాం.భక్తులకు చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తాం.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిసి కెమెరాలు ఏర్పాటు చేశాం.పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం,ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా జాగ్రత్త చర్యలు చేపడుతాము.

# జగిత్యాల వార్త

## సమ్మక్క-సారలమ్మల జాతరకు ఏర్పాట్లు పూర్తి

**నేటి నుండి మూడు రోజుల వరకు జాతర**




**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

గొల్లపెల్లి మండలంలోని చిల్వాకోడూర్ ఎక్కలదేవి గుట్ట వద్ద జరిగే ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.21వ తేది సాయంత్రం నాలుగు గంటలకు సారలమ్మ,పగిడిగిద్ద రాజు,గోవిందరాజులను గద్దెల పైకి తీసుకువచ్చుట,22వ తేది సమ్మక్క,సారలమ్మలకు భక్తులు మొక్కులు చెల్లించుట,24వ తేది శనివారం దేవతలు వన ప్రవేశంతో ముగుస్తాయి.సమ్మక్క,సారలమ్మ ఆగమనంతో మొదలుకొని దేవతలను గద్దెల వద్ద ప్రతిష్ఠించి వనదేవతల పూజలు,వన ప్రవేశ ఘట్టాలు అత్యంత ఆసక్తికరంగా సాగుతాయి.సమ్మక్క,సారలమ్మ జాతర వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని కమిటీ సభ్యులు తెలిపారు.దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం,ఇబ్బంది కలుగకుండా జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు దొంగతనాలు జరగకుండా పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.జాతరకు వచ్చే భక్తులకు త్రాగునీరు,విద్యుత్ లైట్స్,పార్కింగ్ సౌకర్యాలు,కల్పించారు.జాతరకు వచ్చే ప్రజలు పోలీస్ వారికి సహకరిస్తూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలను రోడ్లపై కాకుండా పార్కింగ్‌కు ఏర్పాటు చేసిన స్థలాల్లో పార్కు చేసుకొని సురక్షితమైన ప్రయాణంతో గమ్యస్థానాలకు చేరుకోవాలని కమిటీ సభ్యులు కోరారు.

# భక్తుల కొంగు బంగారం శ్రీవెంకటేశ్వర స్వామి

**భక్తుల కోరిన కోరికలు తీర్చే స్వామి**

**ఘనంగా 40వ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం**

**అధిక సంఖ్యలో పాల్గొంటున్న భక్తులు**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల మండలంలోని తాటిపల్లిలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు మంగళవారం నుండి ఘనంగా ప్రారంభం అయ్యాయి.ఈ బ్రహ్మోత్సవాలు తేది 20 ఫిబ్రవరి 2024 మంగళవారం రోజు నుండి 24 శనివారం తారీఖు వరకు శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు తాటిపల్లిలో ఘనంగా జరుగనున్నాయి.40వ వార్షికోత్సవం నిర్వహిస్తున్నారు.మంగళవారం 20 తేదిన ధజారోహణం ఉదయం 10 గంటలకు నిర్వహించబడును.బుధవారం 21 తేదిన స్వామివారిని ఉదయం 10 గంట ఊరేగింపుగా వెళ్లి కళ్యాణం తదనంతరం స్వామివారి ప్రసాదంగా అన్నప్రసాదం భక్తులు స్వీకరించుట తేది 22 గురువారం రోజున ఉదయం 10 గంటలకు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం తదనంతరం నిత్య కార్యక్రమం తేది 23 శుక్రవారం రోజున సహస్రనామ కుంకుమ పూజ ఉదయం 10 గంటలకు తేది 24 శనివారం రోజున స్వామి యొక్క జాతర స్వామి ప్రసాదంగా అన్న ప్రసాదం 12 గంటలకు



సాయంత్రం 5 గంటలకు స్వామి వారి జాతర జరిగిన పిదప స్వామి వారి దర్శనానంతరం కార్యక్రమం సమాప్తం ఈ కార్యక్రమానికి భగత్ బంధువులు కుటుంబ సమేతంగా పాల్గొని భగవంతుని కృపాకటాక్షాలు పొందాలని మనసారా కోరుకుంటున్నామని భోనగిరి పరివారం,గ్రామ ప్రజలు,ఆలయ ఉత్సవ కమిటీ తాటిపెల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**బుగ్గారం,ప్రభాతవార్త :**

బుగ్గారం మండల కేంద్రానికి చెందిన బంద్ర మల్లేష్ భార్య అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం రోజున వారి కుటుంబాన్ని బుగ్గారం పట్టణ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు జక్కుల లింగన్న పరామర్శించి వారికి 5000 రూపాయల ఆర్థిక సహాయం,25 కిలోల బియ్యం అందజేయడం జరిగింది.ఆయన వెంట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం సత్యన్న,కొలిమి తిరుపతి,నారా శ్రీనివాస్,నగునూరి వెంకన్న తదితరులున్నారు.

## బడ్జెట్ మీటింగ్ వాయిదా వేయాలి

**వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ-రఘు**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల మున్సిపాలిటీకి సంబంధించిన బడ్జెట్ సమావేశం 23న ఏర్పాటు చేశారని,జగిత్యాల మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న చైర్‌పర్సన్ పదవి ఎన్నిక కోసం ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో అటు తర్వాతే సమావేశం ఏర్పాటు చేసి బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని 35వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ మున్సిపల్‌లో ఖాళీగా ఉన్న చైర్మన్ పదవి ఎన్నిక కొరకు 24 లోపల సభ్యులకు అందజేసి,28న ఎలక్షన్ అధికారి సమక్షంలో ఎన్నిక జరపాలని ఎలక్షన్ కమీషన్ ఇచ్చినందున ఈ బడ్జెట్ సమావేశాన్ని వాయిదా వేసి చైర్మన్ ఎన్నిక జరిపి,కొత్త చైర్మన్ ఆధ్వర్యంలో బడ్జెట్ సమావేశం నిర్వహించాలని ఆమె కోరారు.సభ్యులందరు హాజరు కావాల్సిన అవసరంతో పాటు బడ్జెట్‌పై పూర్తిస్థాయి చర్చ జరపాలన్నారు.సమ్మక్క సారక్క జాతర కూడా జరుగుతున్న దృష్ట్యా కొంత మంది జాతరకు వెళ్లే అవకాశం ఉన్న దృష్ట్యా కొత్త చైర్మన్ ఎన్నిక అయిన తరువాతనే బడ్జెట్ సమావేశం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## గుర్తు తెలియని వృద్ధుడి శవం లభ్యం

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**



కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామ శివారులో సోమవారం రోజు గుర్తు తెలియని వృద్ధుడి శవం లభ్యమైన సంఘటన చోటు చేసుకుంది.స్థానిక ఎస్సై సందీప్ తెలిపిన వివరాలు ప్రకారం నాచుపల్లి గ్రామ శివారులోని మిషన్ భగీరథ ట్యాంక్ ప్రక్కన వృద్ధుని శవం గమనించిన స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని తెలిపారు.మృతుడు సుమారు 60 సంవత్సరాల వయస్సు ఉంటుందని ధోతి ధరించి ఉన్నాడని తెలిపారు.

## స్పైని కలిసిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు



**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

బదిలీలో భాగంగా పెగడపల్లి నుండి గొల్లపల్లికి వచ్చిన ఎస్సై చిర్ర సతీష్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్‌లు చిర్ర గంగాదర్,నరసాని తిరుపతిరెడ్డి,మాజీ ఉప సర్పంచ్ కొండ వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పురంశెట్టి వెంకటేశం,పట్టణ అధ్యక్షుడు నేరెళ్ల మహేష్,తడగొండ విజయ్,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంకటి శేఖర్,ఓరుపుల రవి,ఆవుల ప్రవీణ్,తదితరులు ఉన్నారు.

# సిసి రోడ్డు పనులను పరిశీలించిన జువ్వాడి

**మెట్‌పల్లి / మల్లాపూర్ - ప్రభాతవార్త :**

మండలంలోని వెంపేట గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రత్యేక నిధుల ద్వారా మంజూరు అయిన సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు మంగళవారం పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మరమ్మత్తుల గురించి ప్రజాప్రతినిధులు జువ్వాడి దృష్టికి తీసుకెళ్ళగా నిధులు కేటాయించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్మండ లాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి, పెరుమాండ్ల సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీన్‌కుమార్, ఎంపిటిసి పుల్ల శేఖర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అల్లూరి సురేంధర్, గ్రామశాఖ అధ్యక్షుడు వెల్మల రాజరెడ్డి, నాయకులు ఏలేటి శంకర్‌రెడ్డి, ముస్కు శంకర్, పెంటపర్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో ఎంజిఎస్ఆర్ఇజిఎస్ నిధులు రూ5లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు స్థానిక నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. కాగా గ్రామాభివృద్ధికి నియోజకాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర మంత్రులతో మాట్లాడి సంబంధితా శాఖల ద్వారా చర్చించి మరిన్ని



నిధులు నియోజకవర్గానికి మంజూరు చేయించినట్లు తెలిపారు. ఆయన వెంట ఎంపిటిసి మైన లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు, మాజీ విడిసి చైర్మెన్ కంది బుచ్చిరెడ్డి, నాయకులు కొత్తపల్లి రాజరెడ్డి, ఎల్లాల రాకేష్, ఎంచురాల చిన్నారెడ్డి, నారాయణ, తదితరులున్నారు.

# మెట్‌పల్లి వార్త



## సమ్మక్క - సారలమ్మ జాతర ప్రదేశాలను పరిశీలించిన ఏసిపి కృష్ణ



**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలం కొలనూర్ గ్రామ శివారులో ఫిబ్రవరి 21 నుండి జరిగే సమ్మక్క - సారక్క జాతర సందర్భంగా జాతర జరుగు ప్రదేశాలను మంగళవారం పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సిఐ జగదీష్, పోత్కపల్లి ఎస్ఐ జి. అశోక్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఏసిపి కృష్ణ మాట్లాడుతూ... కొలనూర్ జాతరకు వచ్చే ప్రజలు పోలీసుల సలహాలు, సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో వన దేవతలను దర్శించుకుని వెళ్ళాలని సూచించారు. పోలీసులు చూపించిన ప్రదేశంలో వాహనాలు పార్కింగ్ చేసుకోవాలని, రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని, ప్రజలకు ఇతర భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలిగించవద్దని సూచించారు. జాతర జరుగు ప్రదేశాలలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వహించే నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపిఎస్‌లో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**



పట్టణానికి చెందిన చకినం కేదరినాథ్-హిమవర్ష దంపతుల కుమారుడు చకినం రామ్‌బద్రి నాథ్ పుట్టినరోజు సందర్భంగా ఇందిరానగర్‌లోని ఎంపిపిఎస్ పాఠశాలలో సుమారు 140 మంది విద్యార్థులకు స్టేషన రీని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు తహేద్, బొమ్మకంటి ప్రమీల, శైలజ, బాలకిషన్, మాధవి, అమీనాబేగం, తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ ఎస్సైని సన్మానించిన జెఎసి కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడు



**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

మల్లాపూర్ నూతన ఎస్సైగా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన పబ్బ కిరణ్‌గౌడ్‌ను తెలంగాణ ప్రజా సంఘాల జెఎసి కోరుట్లనియోజకవర్గ అధ్యక్షుడు డా.సుతారి రాజేంధర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు సాయం అందించాలని ఎస్సైని కోరారు. అలాగే ఎస్సైని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు పేటా భాస్కర్, జిల్లా అధ్యక్షుడు బొనగిరి మల్లారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పడాల రాజేంధర్, మల్లాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ పెద్దిరెడ్డి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నంకు పాల్పడిన వ్యక్తిపై కేసు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

మెట్‌పల్లి మండలంలోని చింతలపేట గ్రామానికి చెందిన ఆడెపు మహేష్‌పై అదే గ్రామానికి చెందిన బద్దం శ్రీనివాస్‌రెడ్డి అనే వ్యక్తి పెట్రోల్ పోసి నిప్పంటించడానికి ప్రయత్నించగా తప్పించుకోవడం జరిగిందని...బాధితుడు మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిరంజీవి మంగళవారం తెలిపారు. శ్రీనివాస్‌రెడ్డి వ్యవసాయ భూమిని మహేష్‌కు అమ్మడం జరిగిందని అట్టి భూమికి సరిహద్దులు చూపించకుండా శ్రీనివాస్‌రెడ్డి ఇబ్బందులకు గురి చేస్తున్నాడాని ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో మూడు రోజుల పాటు కొనుగోళ్ళు నిలిపివేత

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

సమ్మక్క సారలమ్మల జాతర సందర్భంగా వ్యాపారస్థులు, కమీషన్ ఏజెంట్, హామాలీ, దడువాయి, ఆడకూలీల విజ్ఞప్తి మేరకు ఈనెల 22,23,24 తేదిలలో అనగా మూడు రోజుల పాటు మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో పసుపు కొనుగోళ్ళు నిలిపి వేయనున్నట్లు మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని రైతు సోదరులు గమనించి మార్కెట్ కమిటికి సహకరించాలని తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధిగా చేరండి



**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**

మెట్‌పల్లి పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవ పథకం(ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం అధికారి డిగ్రీ కళాశాల అర్థశాస్త్రం సహాయ ఆచార్యుడులు కె.వెంకయ్య పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణలో మంగళవారం జూనియర్ కళాశాల విద్యార్థిని, విదార్థులతో ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెట్‌పల్లి ప్రభుత్వడిగ్రీ కళాశాలలో బిఎ, బికాం కోర్సులు ఉన్నాయని అవి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనుభవంతో పాటు అన్ని అర్హతలు కల్గిన ఉపన్యాసకులు ఉన్నారాని వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.కాగా గత కొన్ని సం.ల నుండి పిజి కోర్సులతో పాటు ఇతర స్థాయిల్లో మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు నిలిచారాని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వెంకయ్య, స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్‌లతో పాటు సిబ్బంది సంయుక్తంగా కళాశాలలో ప్రథమ సం. హెచ్ఈసి, సిఈసి కోర్సులలో అత్యధిక మార్కులు పొందిన ఇర్ఫాన్, శ్రేయలకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది సంతోష్, సరోజ, బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండ్రికర్ల గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే డా.సంజయ్

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో ఎంపిపిఎస్ పాఠశాల ప్రహారీ గోడ నిర్మాణానికి రూ.5లక్షల 42వేలు మంజూరు కాగా నిర్మాణానికి ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ మంగళవారం భూమి పూజ చేశారు. అనంతరం ముగ్గురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే కళ్యాణ లక్ష్మిచెక్కులను అందజేశారు. అనంతరం పాఠశాలలో సరస్వతి మాతకు పూలదండ వేసి నమస్కరించారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారులు క్రమశిక్షణతో పాఠశాలకు ప్రతిరోజు విద్యానాభ్యసించి పై తరగతులతకు మంచి మార్కులతో వెళ్ళాలని తెలిపారు. కాగా వైద్యుడిగా, ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలను తన సేవలందిస్తూ తనదైన ముద్ర వేసిన డా.కల్వకుంట్ల సంజయ్‌ను గ్రామ పెద్దలు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, మెట్‌పల్లి మండల మాజీ సర్పంచ్‌లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవాణి విద్యార్థుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో సేవలు

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలో కనగర్తి గ్రామంలో మంగళవారం శ్రీవాణి డిగ్రీ, పిజీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమం కనగర్తి దాసరిపద్మహన్మయ్య జడ్‌పిహెచ్ఎస్ హైస్కూల్ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముఖ్య అతిథులుగా ఎంపిపి కునారపు రేణుకాదేవి, జడ్‌పిటిసి గంట రాములు యాదవ్ లు హాజరై మాట్లాడుతూ.... మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూన్నారని కాబట్టే ప్రతి ఒక్కరు ఒక లక్ష్యం ఏర్పరచుకుని దానికి అనుగుణంగా ప్రణాళిక చేసుకుని లక్ష్యం చేరుకోవాలని అదే విధంగా ప్రతి పనిని కూడా కష్టంతో కాకుండా ఇష్టంతో చేయాలని, విద్యార్థులు సేవా దృక్పథంతో ఉండాలని, సమాజంలో సేవాభావం కోరవడిందని, మీరు చేసే జాతీయ సేవ వలన ప్రతి ఒక్కరిలో సేవాభావం పెంపొందాలని ఆశిస్తున్నానని వారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక్ మాట్లాడుతూ... ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ద్వారా నేటి నుంచి వారం రోజుల పాటు కనగర్తి గ్రామంలో ఇంటింటి సర్వేతో పాటు కొన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి సందీప్, కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రావణ్, అధ్యాపకులు అంబాల కుమార్, జంగ సంతోష్, సురేష్, భరత్, రజిత, ఇత్యాల బాపురావు, తుడి రాజు, సాధిక్, దాసరి కుమార్, కోడం స్వామి, ఇత్యాల శ్రీనివాస్, విద్యార్థి, విద్యార్థినీలు, ప్రజలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
ఫోరం ఆఫ్ పిజికల్ సైన్స్ టీచర్స్,బయోలాజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ ఎఫ్‌పిఎస్‌టి అండ్ టిబిఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో 18 మండలాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు గ్రావిటీ ఉన్నత పాఠశాల,జగిత్యాలలో ఆన్‌లైన్ విధానంలో జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాధికారి డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి,జిల్లా సైన్స్ అధికారి బాజోజి శ్రీనివాస్,సెక్టరియల్ అధికారి కొక్కుల రాజేష్‌లు హాజరయ్యారు.జిల్లా విద్యాధికారి,సైన్స్ అదికారి మాట్లాడుతూ పిల్లలను ఉద్దేశించి,విద్యార్థుల భవిష్యత్తు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కొత్తగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన ప్రధానోపాధ్యాయులను సన్మానించడం జరిగింది.ఎఫ్‌పిఎస్‌టి ఫోరం అధ్యక్షులు మచ్చ రాజశేఖర్,టిబిఎస్‌ఎఫ్ ఫోరం అధ్యక్షులు రాజగోపాల్ ఉపాధ్యాయ ఫోరం బాధ్యులు బి.శ్రీనివాస్, రామచంద్రం, రాజ్‌కుమార్,తిరుపతి,అమర్నాథ్ రెడ్డి,మచ్చ శంకర్,పెద్దిరాజు, ప్రశాంతి, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులు 1వ ప్రైజ్ బి.వైష్ణవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,తాటిపల్లి ,2వ ప్రైజ్ టి.సత్యనారాయణ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ,వెల్లుళ్ల,3వ ప్రైజ్ ఎ.ఆశ్రితవర్మ, టిఎస్ఎంఎస్ కండ్లపల్లి వీరిలో ప్రథమ,ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌లో పాల్గొంటారు.




## సంతు సేవాలాల్ జ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ః
సంతు సేవాలాల్ జ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం సంతు సేవాలాల్ మహరాజ్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. గిరిజన ఆదాద్య దైవం సేవాలాల్ మహరాజ్ ఆశయాలను కొనసాగించాలని పెర్కొన్నారు. సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన అభివృద్ధికి పెద్దపీఠ వేస్తుందని తెలిపారు. సంతు సేవాలాల్ ఆలోచన విదానాన్ని స్వీకరించి వారి అడుగుజాడల్లో ముందుకు నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం పక్షాన గిరిజనుల హక్కులను కాపాడుతామని ఎప్పుడు ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే తన దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అద్యక్షుడు చొప్పదండి ప్రకాష్, నాయకులు ఆకునూరి బాల్‌రాజు, గడ్డం నర్సయ్య, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలో గురుకుల విద్యార్థి ప్రతిభ



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
రాష్ట్ర స్థాయి పోటీల్లో తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యార్థులు ప్రతిభను కనబరుస్తూ వస్తున్నారు.ఇదే కోవలో కరీంనగర్ రేకుర్తిలోని లయోలా కాలేజిలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ ఉమెన్స్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించింది.ఈ జట్టులో జగిత్యాలలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ శాఖ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని ఈదునూరి అఖిల తన ప్రతిభను ప్రదర్శించి జట్టు విజయానికి కృషి చేసిందని ఆ కళాశాల పిడిడా లావుడియా హరీరాం పేర్కొన్నారు.ప్రభుత్వ గురుకుల కళాశాలలో చదువుతున్న అఖిల కృషి అభినందనీయమని ఇలాంటి విద్యార్థిని మరికొందరికి ఆదర్శమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు వి.వెంకటేశ్వర్‌రావు,బి.లక్ష్మణ్ తెలిపారు.ఈ విద్యార్థిని ప్రతిభను కళాశాల ప్రిన్సిపల్ డా.గోలి శ్రీలత,ఫిజికల్ డైరెక్టర్ డా.లావుడియా హరీరామ్,కళాశాల అధ్యాపక బృందం అశాబావం వ్యక్తం చేసి అభినందించారు.

## లక్ష్మి నరసింహా స్వామి బ్రహోత్సవాలు ప్రారంభం



కొడిమ్యాల,ప్రభాతవార్త :
కొడిమ్యాల మండలం నల్లగొండ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలులో భాగంగా ఏకాదశి మంగళవారం వేద పండితులచే పుణ్యా వచనం రుత్వికరణం అంకురార్పణం అగ్ని ప్రతిష్ట పూజ కార్యక్రమాలుతో ప్రారంభం జరిగింది.గురువారం కళ్యాణ మహోత్సవం శనివారం స్వామి వారి రథోత్సవం నిర్వహించడం జరిగింది.నల్లగొండ ఆలయ ఈవో అనుష,ఆలయ కమిటీ చైర్మన్ కుటుంబ సభ్యులు,పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## తోటి డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



రామగిరి-ప్రభాతవార్త
ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 కు చెందిన ప్రైవేట్ డ్రైవర్ లక్కాకుల శ్రీనివాస్ ఇటీవలే మృతి చెందగా మంగళవారం అధికారులు.సూపర్‌వైజర్లు,కార్మికులు,తోటి డ్రైవర్ లు తమ వంతుగా ఆర్థిక సహాయం అందించారు.50వేలు జమచేసి పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేశారు.ఈ ఫిక్స్డ్ డిపాజిట్ పత్రాన్ని ఆదివారం పేట గ్రామంలో వారి కుటుంబ సభ్యులకు అందజేసి,తమ ఉదారతను చాటారు.ఈ కార్యక్రమంలో తోటి డ్రైవర్ లు మిల్కూరి శ్రీనివాస్,తాళ్ళపల్లి సంతోష్,గుర్రాల అశోక్,పోస్ట్‌మెన్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దు**

**ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రతిరోజు అధికారులు సమీక్షించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని 13వ వార్డు సలీమా గార్డెన్ వద్ద డ్రైనేజి మరమ్మత్తుల నిర్మాణ పనులు,సలీమా మజీద్ నిర్మాణ పనులను పరిశీలించారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తిచేసేలా చూడాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## జెడ్పి చైర్మన్ దావ వసంతను మర్యాదపూర్వకంగా

**కలిసిన ట్రస్మా జిల్లా నూతన కార్యవర్గం**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
తెలంగాణ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేయగా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపి అభినందించిన జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.ట్రస్మా సభ్యులకు తమ సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని జెడ్పి చైర్‌పర్సన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీధర్‌రావు,జనరల్ సెక్రెటరీ మహదేవ్,ట్రెజరర్,కృష్ణప్రసాద్,నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ ఎన్నిక




రామగిరి-ప్రభాతవార్త
సెంటినరీకాలని విశ్వబ్రాహ్మణ సంఘం,శ్రీ శివ వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోబడినది.8వ కాలనీ గౌరవ అద్యక్షులు నాగుల మల్యాల రాజమౌళి ఆద్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.అద్యక్షులుగా అయిలపురం బ్రహ్మాచారి,ప్రధాన కార్యదర్శిగా ధర్మపురి దేవి,కోశాదికారిగా కాసుల వెంకట సత్యనారాయణ,ఉపాధ్యక్షులుగా కట్ట భూమయ్య,కొత్తపల్లి పుల్లయ్య,మల్కోజ్ భరత్,ముఖ్య సలహాదారులుగా గన్మకుల రాజ్ కుమార్, నరసింహచారి, ఎర్రోజు రాజ్‌కుమార్,ఉప్పుల వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శిగా కలికోట భూమయ్య,రామగిరి భూమయ్య,రాజు,డాక్టర్ ఈ రమేష్,కార్యవర్గ సభ్యులుగా పూసాల సత్యనారాయణ,ఎర్రోజు కిరణ్,కే లక్ష్మణ్,శ్రీమంతుల శంకర్,అనుస్కరి సదానందం,చింతల సదానందం లు ఎన్నికైనారు.

# కమనీయం.... రమనీయం... మత్స్యగిరీంద్ర భూదేవి లీలాదేవి కళ్యాణం



- పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే సత్యనారాయణ



**శంకరపట్నం, ప్రభాత వార్త:** కమనీయం... రమనీయం అంగరంగ వైభవంగా అశేష భక్తజనం నడుమ శ్రీ మత్స్య గిరీంద్ర స్వామి భూదేవి లీలాదేవి కళ్యాణం వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. శంకరపట్నం మండలం కొత్తగట్టు గుట్టపై గల దశ అవతారాల్లోని ఒక అవతారమైన శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి 2024 బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం కళ్యాణం జరుగగా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా ప్రభుత్వం తరపున హాజరై పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను అందజేశారు. ప్రతి కళ్యాణానికి వీణవంక మండలం బేతిగల్ గ్రామస్తులు ఆనవాయితీగా స్వామివారికి సామాగ్రిని అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం అయ్యే శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో కళ్యాణంలో పాల్గొని స్వామివారికి భక్తజనం తమ నివాస గృహాల నుండి ముత్యాల తలంబ్రాలను తీసుకువచ్చి భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపం వద్ద గంటల తరబడి వేచి ఉండి శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి భూదేవి లీలాదేవిలా కళ్యాణాన్ని తిలకించి స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని భక్తులు కోరుకున్న కోర్కెలను మొక్కుకున్న మొక్కులను చెల్లించుకోవడం స్వామివారికి అశేష భక్తజనం ఉండడం విశేషం. తెలంగాణ నలుమూలల నుండి మహారాష్ట్ర, కర్ణాటక భక్తులు అధిక సంఖ్యలో బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ధర్మకర్తల మండలి చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి, ధర్మకర్తలు గరిగె ప్రభాకర్, తాడిచెర్ల కవిత, కొయ్యడ నిర్మల, కుమారస్వామి, కళింగరావు, తిరుపతి, ఐలయ్య, ఈవో సుధాకర్ భక్తులకు సకల సదుపాయాలను బ్రహ్మోత్సవాల్లో ఏర్పాటు చేశారు. కళ్యాణం అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 24న పౌర్ణమి రోజున జాతర నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సరోజన, మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రామగుండంను విద్యుత్ హబ్‌గా చేస్తా

- 10లక్షల చెట్లు పెంచి వాతావరణం సమతుల్యత చేస్తాం
- రామగుండంలో మరో 3200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు
- ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణ - అక్రమ జీరో దందాలు ఆపివేస్తా... అవినీతిని నిరోధిస్తాం
- రామగుండంను మోడల్ మాంచెస్టర్‌గా నిలబెడుతాం
- విలేకరుల సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ వెల్లడి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం పారిశ్రామిక ప్రాంతంను అనేక పరిశ్రమలతో అభివృద్ధి చేయడంతోపాటు మున్సిపల్ ప్రాంతాన్ని మహానగరంగా కాంగ్రెస్ పార్టీ తీర్చిదిద్దితే బిఆర్ఎస్ పార్టీ బొందల గడ్డగా మార్చిందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన రెండు నెలల కాలంలో అసెంబ్లీ సమావేశాలు రెండు పర్యాయాలు జరిగితే రెండవసారి నాలుగు రోజులు ఈ ప్రాంత సమస్యలు అసెంబ్లీలో లేవనెత్తినట్లు ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ గోదావరిఖని నడి బొడ్డున ఓపెన్ కాస్టు గనులను నిర్మించి, బొందలమయం చేసి, గుట్టలు, గుట్టలుగా మట్టి కుప్పలు పోస్తుంటే ఈ ప్రాంత ప్రజలు డస్ట్‌కు తల్లడిల్లిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాలుష్యం వల్ల గోదావరిఖని ప్రాంతంలోని ప్రజలు ప్రతి ఇంటిలో దీర్ఘకాలిక వ్యాధులు, బిపి, షుగర్, హార్ట్‌కు సంబంధించిన అనేక వ్యాధులతో బాధ పడుతున్నారని, వీటన్నింటిని నివారించేందుకు గోదావరిఖని ఏరియాలో పది లక్షల చెట్లను పెంచి, గ్రీన్ బెల్ట్‌గా రూపొందిస్తేనే ఈ ప్రాంతంలోని వాతావరణం సమతుల్యమవుతుందని నిపుణుల సూచనల మేరకు ఆయన సింగరేణి సిఅండ్ఎండిని కలిసి పది లక్షల చెట్ల ఏర్పాటు కోసం చర్చించినట్లు తెలిపారు. రామగుండం ప్రాంతంలో ఎన్టీపీసీలో 800 మెగావాట్ల సామర్థ్యం గల 3 యూనిట్లు, రామగుండం బి పవర్ హౌస్ ప్రాంతంలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యం గల ప్రాజెక్ట్‌ను, మొత్తం 3200 మెగావాట్ల విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేయిస్తానని, ఈ మేరకు ఎనర్జీ మినిస్టర్ సంబంధిత అధికారులతో సంప్రదించి, మొదటి దఫాగా చర్చిస్తే సానుకూలత వచ్చిందని, 3200 మెగావాట్ల విద్యుత్ కేంద్రాలే ఏర్పాట్లే తన లక్ష్యంగా ముందుకు పోతానని తెలిపారు.

**లక్ష్మీ నగర్‌లో 34 కోట్లతో అభివృద్ధి...** గోదావరిఖని వ్యాపార కేంద్రమైన లక్ష్మీనగర్, కళ్యాణ్‌నగర్, శివాజీనగర్, మేదరబస్తీ, అశోక్ నగర్ ప్రాంతాల అభివృద్ధికి 34 కోట్లు ప్రత్యేకంగా మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. లక్ష్మీనగర్ అభివృద్ధిని రామగుండం మున్సిపల్ వాణిజ్య సముదాయ కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావడంతోనే లక్ష్మీ నగర్ అభివృద్ధి మొదలవుతుందని ఆయన తెలిపారు.

**ఇసుక, బూడిద అక్రమ దందాలను నిలిపివేయిస్తాం...** గడిచిన పది సంవత్సరాల కాలంలో ఈ ప్రాంతంలో అనేక అక్రమ దందాలు జరిగి ఈ ప్రాంతాన్ని ఒక పెద్ద మాఫియా కేంద్రంగా మార్చారని ఆయన ఆరోపించారు. రామగుండం ప్రాంతం నుంచి ఇప్పటికే అక్రమంగా తరలి పోతున్న ఇసుక, బూడిదపై అధికారుల దృష్టికి తెచ్చామని, వాటిపై నిఘా ఉందని, అయినప్పటికీ అక్రమ దారులు వారి చర్యలు కొంత వరకు సాగుతున్నాయని ఆయన తెలిపారు. ఎలాంటి ట్యాక్స్‌లు చెల్లించకుండా జీరో దందాలు చేస్తే వారిని ఉపేక్షించేది లేదని ఎలాంటి మాఫియానైనా అడ్డుకుంటానని మాఫియాలను ఆయన హెచ్చరించారు.

**ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణకు మంత్రి హామీ...** గోదావరిఖని పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను ప్రత్యేక నిధులు కేటాయించి, ఆధునీకరించడానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అంగీకరించారని, త్వరలోనే ఆయన ద్వారా ఆర్టీసీ ఆధునీకరణకు శంకుస్థాపన చేపిస్తానని తెలిపారు. బస్టాండ్ ఏరియాలో కనీస వెడల్పు కూడా రోడ్డు లేని కారణంగా అనేక యాక్సిడెంట్లు ప్రతినిత్యం జరుగుతున్నాయని, ఇటీవల ఒక డిసిఎం వ్యాన్ హోటల్ మీదకు దూసుకుపోయిందని, ఆర్టీసీ ఆధ్వర్యంలో వాణిజ్య సముదాయాన్ని నిర్మిస్తామని, ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహించే ఒక పెట్రోల్, డీజిల్ బంక్‌ను కూడా అక్కడి స్థలంలోఏర్పాటు చేసి, నగరాన్ని సుందరీకరణ చేసి, ప్రయాణికుల కోసం ఆర్టీసీ బస్టాండ్‌ను ఆధునీకరిస్తామని, ఇది ఆయన ప్రణాళికలలో భాగమని ఆయన వివరించారు. ఇంకా కోట్లాది రూపాయలతో రామగుండం మున్సిపల్ ప్రాంతాల్లోని డివిజన్లలో అభివృద్ధి పనులు, పాఠశాలలు నిర్మిస్తామని, తాగునీటి సమస్య పరిష్కరిస్తామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బొంతల రాజేష్, కార్పొరేటర్లు కొలిపాక సుజాత, పెద్దెల్లి తేజస్విని, సీనియర్ నాయకులు మారెల్లి రాజిరెడ్డి, తిప్పారపు శ్రీనివాస్, కాల్వ లింగస్వామి, పెద్దెల్లి ప్రకాష్, ఎంచర్ల మహేష్ తదితరులున్నారు.

# సింగరేణి ఆర్జీ 1ను సందర్శించిన డైరెక్టర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** భారత ప్రభుత్వ డైరెక్టర్ సైంటిస్ట్ ఎఫ్ మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్ అండ్ క్లైమెట్ ఛేంజ్ కత్తుల తరుణ్ ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్, కండిషన్స్, మైన్ క్లోజర్ ఆక్టివిటీస్ సంబంధించి సింగరేణి ఆర్జీ 1ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ ఆయనకు పూలబొకే అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముందుగా పర్యావరణ పరిరక్షణ, సంరక్షణలో భాగంగా ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి తనిఖీ చేయటంలో భాగంగా మేడిపల్లి ఉపరితల గనిని సందర్శించడం జరిగింది. మేడిపల్లి ఉపరితల గనిలో రాక్‌టివాల్, క్వారీ ఏరియా పెన్సింగ్ నిర్మాణం, డ్రైన్స్, ప్లాంటేషన్‌లను పరిశీలించారు. అనంతరం ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ కండిషన్స్, మైన్ క్లోజర్ ఆక్టివిటీస్‌కు సంబంధించి జిఎం కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిఎం ఎన్విరాన్‌మెంట్ కార్పొరేట్ జెవిఎల్ గణపతి, ఎన్విరాన్‌మెంట్ అధికారులు కార్పొరేట్ రవి కిరణ్, సిహెచ్.శ్రీనివాస్, వన్‌గ్రూప్ ఏజంట్ బి.సైదులు, ఎజిఎం సివిల్ నాగేశ్వర్ రావు, ఏరియా ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, ఏరియా సర్వే అధికారి ప్రభాకర్, ఫార్టీ అధికారి అభిలాష్, మల్లికార్జున్ యాదవ్ తదితరులున్నారు.

# 2024-25బడ్జెట్ ప్రత్యేక సమావేశం

2024-25ఆర్థిక సంవత్సరం బడ్జెట్ మొత్తం రూ. 4359.87లక్షలు





**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అధ్యక్షతన 2024-25ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ ప్రత్యేక సమావేశం మంగళవారం నిర్వహించి, ఆమోదించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణాన్ని అత్యుత్తమ పట్టణంగా తీర్చిదిద్దుటకు ఈ బడ్జెట్ రూపొందించడం జరిగిందన్నారు. కోరుట్ల పట్టణాభివృద్ధికి కౌన్సిలర్లంతా సహకరించాలని కోరారు. కోరుట్ల పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధిలో ఉత్తమ స్థానం కలిగి ఉందని, రాబోవు రోజుల్లో ఆదాయ వనరులు పెంచుటకు కౌన్సిలర్లంతా తోడ్పడాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, కమీషనర్ బట్టు తిరుపతి, డిప్యూటీ డీఈఈ అభినయ్, టీపీఓ ప్రవీణ్, టీపీఎస్ రమ్య, జేఏఓ శివకుమార్, మేనేజర్ రాకేష్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల మున్సిపాలిటీ 2024-25ఆర్థిక సంవత్సర బడ్జెట్ పద్దులు : 2024-25ఆర్థిక సంవత్సరం బడ్జెట్ మొత్తం రూ. 4359.87లక్షలు, 2024-25ఆర్థిక సంవత్సరం కాపిటల్ గ్రాంట్స్ రూ. 2979.86లక్షలు , 2024-25 ఆర్థిక సంవత్సరం జనరల్ ఫండ్ ఆదాయం రూ. 1350.01లక్షలు, 2024-25ఆర్థిక సంవత్సరం చార్జ్‌డ్ వ్యయం రూ. 1079.40లక్షలు , తెలంగాణ పురపాలక సంఘం చట్టం 2019సెక్షన్ 107అనుసరించి , జీతాలు రూ. 525.00లక్షలు , పారిశుద్ధ్య ఖర్చులు రూ. 139.20లక్షలు , కరెంట్ చార్జీలు రూ. 180.20లక్షలు , ఋణాలు చెల్లింపు రూ. 100.00లక్షలు , హరితహారం సెక్షన్ 107సబ్ సెక్షన్ (4)డీ రూ. 176.90లక్షలు , నిర్వాహణ వ్యయం రూ. 180.61లక్షలు , మిగులు బడ్జెట్ రూ. 90లక్షలు , మిగులు బడ్జెట్‌లో 1/3వంతు మౌళిక వసతుల కల్పన విలీన ప్రాంతాల అభివృద్ధి, అభివృద్ధి చెందని ప్రాంతాలు, బలహీన వర్గాల ప్రాంతాలు, మైనార్టీల ప్రాంతాల్లో, మురికి వాడలలో అభివృద్ధి కొరకు కేటాయింపు రూ. 30లక్షలు, ప్రజా సౌకర్యాల కోసం రూ. 20లక్షలు, వార్డుల వారీగా పనులు రూ. 40లక్షలు కేటాయించారు.

## వార్త కథనానికి స్పందన

# ఎరువుల బస్తాల డబ్బులు చెల్లించని డైరెక్టర్లపై చర్యలు

- సహాయ రిజిస్టర్ అరుణ్ జ్యోతి - చందుర్తి సహకార సంఘ కార్యాలయం సందర్శన



**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులు పొందాల్సిన ఎరువుల బస్తాలను సంఘం డైరెక్టర్లు తీసుకు వెళ్లి సంఘానికి నాలుగు సంవత్సరాల నుంచి డబ్బులు చెల్లించకపోవడంతో 'ఎరువుల బస్తాలను నొక్కేసిన సొసైటీ డైరెక్టర్లు' నాలుగేళ్లుగా సొసైటీకి బకాయి పడ్డ 7లక్షల రూపాయలు అనే వార్త కథనం వార్త కరీంనగర్ ఎడిషన్‌లో ఈ నెల 10వ తేదీన ప్రచురణ కాగా, జిల్లా సహకార సంఘం అధికారులు స్పందించారు. ఇప్పటికే నాలుగు దఫాలుగా బ్రాంచి మేనేజర్, సేల్స్ అధికారి తదితరులు చందుర్తి సహకార సంఘాన్ని సందర్శించి, ఎరువుల బస్తాల డబ్బులు చెల్లించాలని ఆదేశించినప్పటికీ సంఘం డైరెక్టర్ల నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఈ విషయంపై జిల్లా సహకార అధికారి సీరియస్‌గా స్పందించారు. వెంటనే డబ్బులు రికవరీ చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా సహకార శాఖ సహాయ రిజిస్టర్ (ఆడిట్) అధికారి అరుణ్ జ్యోతిని ఆదేశించగా, అరుణ్ జ్యోతి మంగళవారం చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ సంఘం డైరెక్టర్లు 7లక్షల పైగా రూపాయల ఎరువుల బస్తాలను తీసుకొని సంఘానికి నాలుగు సంవత్సరాల నుంచి డబ్బులు చెల్లించకపోవడంతో జిల్లా అధికారులు ఈ వ్యవహారంపై కఠినంగా ఉన్నారన్నారు. ఈ ఎరువుల తతంగం వార్త దినపత్రికలో ప్రచురణ కావడంతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా సహకార అధికారి తీవ్రంగా స్పందించారు. వెంటనే ఎరువుల బస్తాల డబ్బులు చెల్లించాలని, లేనిచో సంఘం డైరెక్టర్‌లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు ఆదేశించారు. సంఘం డైరెక్టర్లు ఎరువుల డబ్బులు చెల్లించడంలో ఆలస్యం చేయడంతో సహాయ రిజిస్టర్ అరుణ్ జ్యోతి వెంటనే డబ్బులు చెల్లించాలని డైరెక్టర్లను కోరారు. రెండు రోజుల్లో డబ్బులు చెల్లిస్తామని చందుర్తి సహకార సంఘం సిఈవో గంగా రెడ్డి లిఖిత పూర్వకంగా మామీ ఇచ్చారు. ఏది ఏమైనా వార్త కథనంతో ఎరువుల డబ్బులు చెల్లించేందుకు కథ సుఖాంతమైంది.

# రాష్ట్రస్థాయి గణిత ఒలింపియాడ్‌లో సత్తాచాటిన పారమిత విద్యార్థులు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ఇటీవల శ్రీనివాస రామానుజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రామానుజన్ గణిత ఒలింపియాడ్‌లో కరీంనగర్ పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అవార్డులను కైవసం చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా రెండవ లెవల్‌లో నిర్వహించిన ఒలింపియాడ్‌లో ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి మొదటి, రెండు, నాలుగోవ ర్యాంకులు, ఆరుగురు విద్యార్థులు జిల్లా స్థాయి ర్యాంకులు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రముఖ విద్యావత్తే జయప్రకాష్ నారాయణ( మాజీ ఐఏఎస్) చేతుల మీదుగా విద్యార్థులు అవార్డులు అందుకున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయి అవార్డులు గెలుపొందిన విద్యార్థులలో చవట లక్ష్మీ హాసిని 10వ తరగతి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు, పబ్బతి విద్వాన్ 7వ తరగతి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు, చవట వెంకట మోక్షిత్ 8వ తరగతి రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించగా, ఆరుగురు విద్యార్థులు జే.శ్రేష్ఠ 6వ తరగతి, జి.సంతోష్ 7వ తరగతి, సిహెచ్.శ్రీకాంత్, కె.అగస్త్య 8వ తరగతి, ఎస్ రూప నిగమ 9వ తరగతి, ఎం.సిరిశాంభవి 10వ తరగతి విద్యార్థులు



జిల్లాస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి అవార్డులను గెలుపొందిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన రావు, అనూకర్‌రావు, రశ్మిత, రాకేష్, వియుఎం ప్రసాద్, వినోద్‌రావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, గైడ్ టీచర్ పవన్ సింగతి, గణిత ఉపాధ్యాయులు, సమన్వయ కర్తలు పాల్గొన్నారు.

# ఆదర్శ్‌నగర్ పూరి గుడిసెల దహన ఘటనపై అనేక అనుమానాలు

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారావు**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని ఆదర్శ నగర్ ప్రాంతంలో దాదాపు 30 పూరి గుడిసెలు దగ్ధమైన విషయంలో అనేక అనుమానాలు ఉన్నాయని, ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, పూరి గుడిసెల నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం ఆదర్శ్ నగర్‌లో అగ్ని ప్రమాదంలో దగ్ధమైన పూరి గుడిసెల ప్రాంతాన్ని బీజేపీ శ్రేణులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూరి గుడిసెలు ఉన్న ప్రాంతం భూ వివాదంలో ఉందని, అలాంటప్పుడు గుడిసెలకు కిరాయి ఎవరు వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు. వివాదాస్పద స్థలంలో నివసిస్తున్న నిరుపేదలు మేడారం జాతరకు వెళ్లిన సమయం చూసి భూ కబ్జాదారులు ఇలాంటి చర్యలకు పాల్పడ్డారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని, ఈ విషయంలో నిజాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం పోలీస్ యంత్రాంగంపై ఉందన్నారు. ఘటనపై వాస్తవాలను నీగ్గు తేల్చాలని, నిరుపేద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని బీజేపీ జిల్లా పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, ఎర్రం మహేష్, కార్పొరేటర్లు కోలగని



శ్రీనివాస్, దుర్శెట్టి అనూప్, పెద్దపల్లి జితేందర్ రాపర్తి ప్రసాద్, బండ రమణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, కటకం లోకేష్, అనిల్, ప్రసన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్‌లో అచీవర్స్ విద్యార్థుల ఘనత


**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** మంగళవారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగిన ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్ రాష్ట్ర స్థాయి అవార్డుల కార్యక్రమంలో ఎం.నిషిత 7వ తరగతి రాష్ట్ర స్థాయి ర్యాంకు, టీ.మహాశ్రీ 9వ తరగతి, బి.ద్వారకసాయి 8వ తరగతి, జి.సిద్దేశ్వర్ రెడ్డి 5వ తరగతి, టి.సహశ్రీ 6వ తరగతి, లక్ష్మీ సంయుక్త 3వ తరగతి జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి అవార్డులు సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లోక్ సత్తా అధినేత జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా అవార్డులు స్వీకరించారు. అనంతరం విద్యార్థులను జయప్రకాష్ నారాయణ, పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవి, తల్లిదండ్రులు అభినందించారు.



# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించాలి

**- ఎలాంటి సమస్యలకు తావివ్వరాదు - అదనపు కలెక్టర్ బిఎస్ లత**


**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** ఈనెల 28 నుండి మార్చి 14 వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బంధీగా,ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు.మంగళవారం రోజున ఐడివోసి సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఇంటర్మీడియట్ మొదటి,రెండవ సంవత్సరాల వార్షిక పరీక్షల నిర్వహణపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు 14,452 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఇందులో 12400 మంది జనరల్,2142 వొకేషనల్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.మొదటి సంవత్సరంలో 5717, రెండవ సంవత్సరంలో 6683 మంది,వొకేషనల్ కోర్సులో మొదటి సంవత్సరంలో 949,రెండవ



సంవత్సరంలో 1193 మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.పరీక్ష కేంద్రాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని,ప్రతి కేంద్రంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని,144 సెక్షన్ విధించాలని,పరీక్ష సమయంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని తెలిపారు.అన్ని పరీక్ష కేంద్రాల్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని,పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అగ్నిమాపక ప్రమాదాలు జరుగకుండా ముందస్తు ఏర్పాట్లు పరిశీలించాలని అగ్నిమాపక శాఖ అధికారులను ఆదేశించారు.ఇన్విజిలేటర్‌ల కోసం అవసరమైన ఉపాధ్యాయులను డిప్యూటి చేయాలని విద్య శాఖ అధికారులను ఆదేశించారు. వచ్చే వారంలోగా విద్యార్థులను పరీక్షలకు సంసిద్దులుగా చేయాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు సమయానికి ముందే ఆర్టీసి బస్సులను రీ షెడ్యూల్ చేయాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి నారాయణ,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ వార్త



# ఈవీఎం గోదాం తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్

**కరీంనగర్,ప్రభాతవార్త:** కరీంనగర్ కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదామును మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తనిఖీ చేశారు. ఈవీఎంల సంబంధించి పలు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. టెక్నికల్‌గా ప్రాబ్లమ్ ఉన్న కొన్ని ఈవీఎంలు, వివి ప్యాడ్స్‌ను హైదరాబాద్‌కు తరలిస్తుండగా ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. వాటిని జాగ్రత్తగా తీసుకెళ్లాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సిరాజ్ హుస్సేన్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బీజేపీ పార్టీ ప్రతినిధి ఎడమ సత్యనారాయణ రెడ్డి, సిపిఐ(ఎం) వాసుదేవ రెడ్డి, ఎంఐఎం బర్కత్ అలీ, టిడిపి కళ్యాడపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన యూనివర్సిటీకి పీఎం ఉషా పథకం ద్వారా రూ.20కోట్లు మంజూరు

**- ఉపకులపతి సంకసాల మల్లేష్**



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** సోమవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో వివిధ విశ్వవిద్యాలయాల అభివృద్ధికి, వివిధ ప్రాజెక్టుల కొరకు, పరిశోధనల విస్తరణ కొరకు నిధుల మంజూరులో భాగంగా శాతవాహన విశ్వవిద్యాలయానికి ప్రధానమంత్రి ఈచ్చతర్ శిక్షా అభియాన్ పథకం కింద రూ.20 కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు. శాతవాహన విశ్వవిద్యాలయం 2023 సంవత్సరంలో పిఎం ఉషా(అంతకుముందు ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్) రుసా(రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్) కింద ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, అందులో భాగంగానే శాతవాహన విశ్వవిద్యాలయానికి రూ.20కోట్లు మంజూరు చేశారని ఉపకులపతి ఆచార్య మల్లేశ్ సంకసాల తెలిపారు. మంజూరు కాబడిన రూ.20 కోట్లలో రూ.10 కోట్లు భవనాలకు, రూ.6 కోట్లు నూతన ఆవిష్కరణలకు, రూ.4 కోట్లు సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి కొరకు వినియోగించబడతాయని వివరించారు. ప్రధానమంత్రితో జరిగిన దృశ్యమాధ్యమ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచర్య ఎం.వరప్రసాద్, బోధన భోదనేత సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పీఎం ఉషా నిధులు శాతవాహన విశ్వవిద్యాలయమునకు లభించడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన పూర్వ ఉపకులపతులకు, రిజిస్ట్రార్లకు, రాజకీయ నాయకులకు, శాతవాహన విశ్వవిద్యాలయ భోదన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే భారత ప్రధానమంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజులలో శాతవాహన విశ్వవిద్యాలయం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి న్యాక్ అనుమతి కూడా పొందుతుందని ఆశిస్తున్నామని అన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**- వారికి పక్కా ఇళ్లతో పాటు, రూ.1లక్ష తక్షణ ఆర్థిక సహాయం అందించాలి**

**- ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకొని వారికి పక్కా ఇళ్లతో పాటు తక్షణ ఆర్థిక సాయం కింద రూ.1లక్ష అందజేయాలని కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరా నగర్ అగ్ని ప్రమాద సంఘటన స్థలాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే స్లమ్ ఏరియా(మురికివాడల)లపై దృష్టి పెట్టి పక్క ఇల్లు నిర్మించి ఇవ్వాలని, తక్షణ ఆర్థిక సాయం కింద రూ.1లక్ష గుడిసెలు కాలిపోయిన బాధితులకు అందజేసి ప్రభుత్వం వారికి అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, కార్పొరేటర్లు మేచినేని వనజ అశోక్‌రావు, తోటరాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

# నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న మట్టిని అడ్డుకున్న గ్రామస్థులు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం ఘన్ముకుల గ్రామంలోని తూర్పుకుంట నుండి మట్టిని కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్నాడని మంగళవారం గ్రామస్థులు వాహనాలను అడ్డుకున్నారు. వీణవంక మండల కేంద్రంలో కొనసాగుతున్న నాలుగు వరుసల రోడ్డుకు ఘన్ముకుల గ్రామంలోని కుంట నుండి నీటి పారుదల శాఖ అధికారులు ఒక మీటర్ లోతుతో 150 లారీల మట్టిని తీసుకోవాలని సదరు కాంట్రాక్టర్ కు



ఉత్తర్వులు జారీ చేయగా దాన్ని గ్రామస్థులు అంగీకరించలేదు. కాగా కుంట నుండి సుమారు రెండు మీటర్ల కంటే ఎక్కువ తీస్తున్నాడని, దీని వలన కుంట పై భాగం, కింది భాగం బావులలో భూగర్భ జలం అడుగంటి పోయి పంటలు ఎండిపోయే ప్రమాదముందని, గ్రామ తాజా, మాజీ సర్పంచ్ సునీత మల్లారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కొమురయ్యల ఆధ్వర్యంలో మట్టిని పనులకు తరలించవద్దని రైతులు అడ్డుకున్నారు. దీనిపై సహాయక ఇంజనీర్ కె. స్వామిదాస్ ను వివరణ కోరగా మేము పంపిన ఉత్తర్వుల కంటే మించి మట్టిని తీస్తే అడ్డుకోవచ్చని తెలిపారు.

## గణంగా మహా మండల 108రోజుల శివదీక్ష పడిపూజ



**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండల కేంద్రంలో మంగళవారం రోజున జరిగిన మహా మండల 108 రోజుల శివదీక్ష పడిపూజకు శివ స్వామి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. గ్రామానికి చెందిన కొమురవెల్లి మల్లన్న స్వామి వారి గుడి పూజారి అయిన ముక్కెర పోచయ్య యాదవ్ కుమారుడు ముక్కెర మల్లేశం 108 రోజుల మహా మండల శివదీక్ష శివరాత్రి పర్వదినానికి పూర్తి అవుతున్న సందర్భంగా శివుడికి సంబంధించిన పడిపూజ గణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్కు సంబంధించిన గురుస్వామి జగదీశ్వర్, గంగిపల్లి నుండి తిరుపతి గురుస్వాముల ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించి శివభక్తులకు భిక్ష, తీర్థ ప్రసాదాలు అందజేశారు. గొల్ల కురుమ యాదవ సంఘం డైరెక్టర్లు, మండల యాదవ సంఘం అధ్యక్షులు ముక్కెర సదానందం దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ సంతోష్ బెంచీల అందజేత

**జూలపల్లి, ప్రభాతవార్త :**



జూలపల్లి మండలం నాగులపల్లి గ్రామంలో మంగళవారం రోజున ప్రభుత్వ పాఠశాలకు బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ సంతోష్ తమ బ్రాంచ్ పేరుతో మూడు బెంచీలు, అమీరిశెట్టి వెంకటేష్ అతని తండ్రి అమరిశెట్టి మల్లయ్య రెండు బెంచీలను మొత్తం ఐదు బెంచీలను సుమారుగా 15000 రూపాయల విలువగల బెంచీలను పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమంలో అమీరిశెట్టి మల్లయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలకు ఈ ఊరు మీద ఉన్న మమకారంతో బెంచీలు అందించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపి అనంతరం శాలువతో వారి ఇరువురిని ఘనంగా సన్మానించారు. గ్రామస్థులు వారిని అభినందించారు. అలాగే మాజీ సర్పంచ్ పోలవేణి వీరయ్యయాదవ్ తన సొంత ఖర్చులతో ట్రావెలింగ్ చార్జి అందించి బెంచీలు తెప్పించారని వారిని గ్రామస్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కవిత, ఎంపీటీసీ కత్తెర్ల శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ పోలవేణి వీరయ్యయాదవ్, గ్రామపంచాయతీ కార్యదర్శి సంతోష్, బ్యాంక్ బరోడా మేనేజర్ సంతోష్, అమీరిశెట్టి మల్లయ్య, గ్రామస్థులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సోడియంను తయారు చేసిన విద్యార్థి

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**




ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బండి నవ్య అడ్జస్టెబుల్ పోడియంను తయారు చేసి ప్రతిభను కనబరిచింది. పోడియం రకరకాల కార్యక్రమాల్లో మాట్లాడటానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. స్కూల్లో జరిగే కార్యక్రమాల్లో విద్యార్థులు తమ ఎత్తును బట్టి మార్చుకోవడానికి అనుగుణంగా పోడియం తయారు చేస్తారు. జగిత్యాల జిల్లా నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికై ఇన్నోవేషన్ చేసిన బండి నవ్యకు గైడ్ చేసిన టీచర్‌ను ప్రధానోపాధ్యాయులు బండారి మధు, మిగతా ఉపాధ్యాయులు అభినందించారు.

## విద్యార్థులు కష్టపడి చదవాలి

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

విద్యార్థులు కష్టపడి చదివితే, కష్టమనేది తెలియదని పలువురు పూర్వ విద్యార్థులు తెలిపారు. మంగళవారం మండలంలోని పెద్దాపూర్ క్యాంప్ తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర కళాశాలలో ఆయా సంవత్సరాలకు సంబంధించిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ కె. విద్యాసాగర్‌మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులు వ్యక్తిత్వ వికాసానికు వృద్ధి చేసుకోవాలన్నారు. గురుకుల సొసైటీ విద్యా విధానాలకు తగ్గట్టుగా విద్యను బోధిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక చదువు, పరీక్షలను నిరంతరంగా నిర్వహిస్తున్నామనితెలిపారు. కాగా పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు వెంకటరమణ, ఉపాధ్యక్షుడు డిశ తిరుపతిలు గత సం.లో పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంక్‌లు సాధించిన పదవ, ఇంటర్ విద్యార్థులకు పదివేల నగదును, అలాగే ఈ సంవత్సరము 5 తరగతి నుండి 10వ తరగతి వరకు ఎస్ఎ పరీక్షల్లో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థులకు, ప్రస్తుత 10వ తరగతి విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, పెన్నులు, పరీక్ష ప్యాడ్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కట్కం మహేష్, శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్, అల్లూరి మహేంధర్‌రెడ్డి, ఉపేందర్, చంద్రయ్య, కళాశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

ఈనెల 8న జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని ఆత్మకూర్‌కు చెందిన చౌట్‌పల్లి రాజేంధర్‌కు తీవ్రగాయాలవ్వగా హాస్పిటల్‌లో అడ్మిట్ కాగా బాధితుడు రాజేంధర్‌ను అంబేద్కర్ హెల్పింగ్ హ్యాండ్-ఆత్మకూర్ సభ్యులు మంగళవారం పరామర్శించి ఆర్థికసాయంగా రూ.14వేలను అందజేశారు. అంబేద్కర్ హెల్పింగ్ హ్యాండ్-ఆత్మకూర్ పాల్గొన్నారు.

## గోపా(గౌడ అఫిషియల్స్, ప్రొఫెషనల్స్) క్యాలెండర్ ఆవిష్కరణ

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**



పట్టణంలోని రవీంద్ర జూనియర్ కళాశాలలో మంగళ వారం గోపా(గౌడ అఫిషియల్స్, ప్రొఫెషనల్స్) క్యాలెండర్ 2024 ను మెట్‌పల్లి మండలాధ్యక్షుడు సుద్దాల రాజేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు పుల్ల వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాన కార్యదర్శి కోటగిరి అరుణ్‌గౌడ్, కోటగిరి విక్రమ్‌గౌడ్, జుంగుల వెంకటేష్‌గౌడ్, పుల్ల సౌజన్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు .



**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలంలో కన్నూరు, కమలాకర్, మర్రిపల్లిగూడెం, మాదన్నపేట గ్రామాలలో నిర్వహించే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు కరెంటు సదుపాయం కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కమలాపూర్ కాంగ్రెస్ నాయకులు కోరగా వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో పొన్నం మాట్లాడి విద్యుత్ అందజేయమని అధికారులకు సూచించగా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ ను సరఫరా చేశారు. అందుకుగాను మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, హుజూరాబాద్ నియోజకవర్గం జనరల్ సెక్రటరీ బిక్షపతి, కన్నూరు సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ నల్లని సురేష్, యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనగాని శివకృష్ణ, కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఫిబ్రవరి 28న కాంప్లెక్స్ స్థాయి సైన్స్ డే

**కమలాపూర్, ప్రభాత వార్త:**

ఫిబ్రవరి 28న ప్రఖ్యాత సైన్స్ శాస్త్రవేత్త డాక్టర్ సివి రామన్ జన్మదినం సైన్స్ డే ను పురస్కరించుకుని కమలాపూర్ మండల కేంద్రంలోని జడ్‌పిహెచ్ఎస్ బాయ్స్ కమలాపూర్ పాఠశాలలో కాంప్లెక్స్ పరిధిలోని ఉన్నత ప్రాథమికోన్నత, ప్రాథమిక, కేజీబివి, మోడల్ స్కూల్ పాఠశాలలోని ఒకటి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక ప్రగతిపై ఆసక్తిని కలిగించడానికి వారిలోని విజ్ఞాన శాస్త్ర జిజ్ఞాసను వెలికితీయడానికి, భావిశాస్త్రజ్ఞులకు దారి చూపడానికి ఈ సైన్స్ మేళాను కాంప్లెక్స్ పరిధిలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో డిఈవో, మండల విద్యాధికారి పాల్గొంటారని, జడ్‌పిహెచ్ఎస్ బాయ్స్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం. రాజమల్లయ్య తెలిపారు.

## సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపురంలో జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆలయ నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఎండి. అయాజ్, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్ పాతకాల రమేష్, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, పిఏసిఎస్ డైరెక్టర్ తిరుపతి రావు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ అంతరాయం కలగకుండా భక్తులు సహకరించాలి

**- గోదావరిఖని ఎసిపి మడత రమేష్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ట్రాఫిక్ అంతరాయం కలగకుండా భక్తులు సహకరించాలని గోదావరిఖని ఎసిపి మడత రమేష్ అన్నారు. గోదావరిఖని గోదావరి వద్ద సమ్మక్క సారలమ్మ జాతర భద్రత దృష్ట్యా ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లపై అధికారులతో, సిబ్బందితో మాట్లాడి వారికి ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర దృష్ట్యా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాతర సందర్భంగా ఎసిపి 2, సిఐలు 6, ఎస్ఐలు 23, ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్ 23, కానిస్టేబుల్స్ 28, హోంగార్డ్స్ 27, సింగరేణి ఎస్అండ్‌పిసి 48, ఎన్‌సిసి క్యాడెట్స్ 29, మొత్తం 185 మంది అధికారులు, సిబ్బంది, 12 స్పెషల్ పార్టీ సిబ్బందితో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జాతర ప్రాంగణంలో, జాతర మొత్తం 55 సిసి కెమరాలు ఏర్పాటు చేసి, జాతర మొత్తాన్ని సిసి టివి కెమరాల పర్యవేక్షణలో ఉంచామని తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే గోదావరిఖని ఎసిపి 8712656515, సిఐ గోదావరిఖని టూటౌన్ 8712656520, గోదావరిఖని వన్‌టౌన్ సిఐ 8712656516 లేదా డయల్ 100కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిసిఎస్ ఎసిపి వెంకటస్వామి, గోదావరిఖని టూటౌన్‌సిఐ ప్రసాద రావు,ట్రాఫిక్ సిఐ రాజేంద్ర ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వివిధ పనుల కోసం కార్యాలయానికి

# వచ్చే వారికి స్నేహ పూర్వక వాతావరణంలో సేవలందించాలి



గోదావరిఖని, ప్రభాతవార్త.

వివిధ పనుల కోసం కార్యాలయానికి వచ్చే వారికి స్నేహ పూర్వక వాతావరణంలో సేవలందించి, నగర పాలక సంస్థకు మంచి గుర్తింపు తీసుకు రావాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ మున్సిపల్ సిబ్బందిని కోరారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏక పక్షంగా దరఖాస్తులు తిరస్కరించకుండా ఏ పత్రాలు జత చేయాలో ముందుగానే అవగాహన కల్పించాలని అన్నారు. తిరస్కరించడానికి తగిన కారణాలు దరఖాస్తుదారుకు తెలియజేయాలని అన్నారు. సమయ పాలన పాటిస్తూ విధులకు హాజరు కాఆలని అన్నారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ త్రయంబకేశ్వర్, సెక్రటరీ రాజు, అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, సూపరింటెండెంట్ మనోహర్ తదితరులున్నారు.

## ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులు ఫిర్యాదు చేస్తూ పూర్తి సహాయం అందిస్తా

**- ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ స్పష్టీకరణ**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) కర్మాగారంలో ఉద్యోగాల కోసం లక్షల రూపాయలు బ్రోకర్లకు లంచాలు ఇచ్చి మోసపోయిన నిరుద్యోగులు కోరితే ఏ విధమైన సహాయం అయినా చేస్తానని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల కోసం లక్షల రూపాయలు లంఛాలు ఇచ్చి మోసపోయిన వారు వారి వారి పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదు చేసి, తనకు తెలియజేస్తే వారికి డబ్బులు వాపస్ ఇప్పించడంతోపాటు దళారీలను జైలుకు కూడా పంపిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## వనం నుండి జనంలోకి నేడు సారాలమ్మ రాక



ఎలిగేడు,ప్రభాతవార్త :

కాకతీయ రాజులతో పోరాడి వీర మరణం పొందిన సమ్మక్క సారలమ్మ జాతరను ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరుపుకుంటారు. ఎలిగేడు మండలం లాలపల్లి శివారులోని పెండ్లి పోరుగుట్ట వద్ద ఈ నెల 21 నుండి 24 వరకు జరిగే జాతరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జాతర కమిటీ చైర్మన్ సింగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ మంచినీరు చలవ పందిళ్ళు వేసి సమ్మక్క సారలమ్మ గద్దెలను అందంగా అలంకరించినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం రోడ్డుపై గుంతలు లేకుండా మట్టిని పోయడం దుకాణాల వేలం దారులకు విద్యుత్తు మంచినీరు కల్పించడం జరిగింది అన్నారు. రేపు సాయంత్రం పూజారుల మంత్రోచ్ఛరణల మధ్య కంక వనము నుండి సారాలమ్మ గద్దెకు చేరుకుంటుందని గురువారం తల్లి సమ్మక్క గద్దెకు చేరుకుంటుందని శుక్రవారం భక్తులు ముక్కుల్ని చెల్లించుకుంటారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి వనదేవతలకు మొక్కుల్ని చెల్లించుకోవాలని సూచించారు.

## మహిళ సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



మహిళ సాధికారిత కేందద్రం ఆధ్వర్యంలో సోమవారం వెన్నంపల్లి వెల్‌నెస్ సెంటర్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్ర ామానికి ముఖ్య అతిథిలుగా మహిళ సాధికారిత కేంద్రం నుండి జెండర్ స్పెషలిస్ట్ సుచరిత,స్వప్న మాట్లాడుతూ భేటీ పడావో యొక్క ముఖ్య ఉద్దేశం,లింగ వివక్షత,బృణ హత్యలు,బాల్య వివాహాలు,హెల్ప్ లైన్ నంబర్స్ 181, 100,1098,14567,155209 పోషక ఆహార విలువలు,పిసి అండ్ పిఎన్‌డిటి,సిహెచ్ఐఎల్‌డి పెళ్లి ఎసిటి 2006,పిఓపిఎస్ఓ ఎసిటి,2012, డిఎవి సిటి 2005,సఖి సేవలు,అనిమీయ ,ఆరోగ్యం, ఆడ పిల్లలు సమయస్ఫూర్తితో స్వయం సంరక్షణ విద్య నేర్పుకోవాలని,గవర్నమెంట్ పథకాలు, పొదుపు, సేవలు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. భాగంగా 1 ఎఎన్ఎం విజయ,ఆశా కార్యకర్తలు, మహిళలు మొదలైన వారు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## ఆర్థిక అక్షర్యాసతతోనే మహిళలకు చేయూత



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఆర్థిక అక్షరాస్యతతోనే మహిళలకు చేయూత లభిస్తుందని జిల్లా మహిళా సాధికారక కో ఆర్డినేటర్ దయాఅరుణ తెలిపారు. మంగళవారం జిల్లా మహిళా సాధికారిక కో ఆర్డినేటర్ దయా అరుణ రామగుండంలోని ఎంపిడిఓ కార్యాలయంలో విఓఎ సమావేశంలో ఫైనాన్షియల్ లిట్రసీ నిపుణులు ఎస్.సంధ్యతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు ఆర్థిక ద్రవ్యోల్బణంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిస్టిక్ ప్రాజెక్ట్ మెనేజర్ రవి, ఎపిఎం నవ్య, మహిళ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

## కలెక్టర్‌లోని మ్యూజియంను సందర్శించిన విద్యార్థులు



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మ్యూజియంను మంగళవారం పెద్ద కల్వల నోబెల్ హైస్కూల్‌కు చెందిన 59 మంది విద్యార్థినీ, విద్యార్థులు సందర్శించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సాంస్కృతిక చరిత్రను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన మ్యూజియంను నోబెల్ హెస్కూల్ ఫీల్డ్ విజిట్‌లో భాగంగా స్వచ్ఛందంగ విచ్చేసి సందర్శించారు. అనంతరం సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వివి ప్యాట్ ద్వారా ఎన్నికల్లో ఓటు వేసే విధానాన్ని విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో నోబెల్ హైస్కూల్ ఉపాధ్యాయురాలు బెజ్జంకి రాధిక, విద్యార్థినీ, విద్యార్థులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యే చింతకుంట విజయరమనారావుకు వినతి పత్రం అందజేత

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండలం పెద్దాపూర్ నాయకులు మంగళవారం రోజున పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు నివాసంలో పెద్దాపూర్ ఎస్సీ కాలనీ నుండి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ వద్దకు మెటల్‌రోడ్డు,పెద్దాపూర్ బస్టాండ్ నుండి అరటితోట వరకు డ్రైనేజ్ నిధులు మంజూరు గురించి వినతి పత్రం ఎమ్మెల్యే విజయరమణారావుకు అందించిన కంకణాల జ్యోతిబసు,బీజేవైఎం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యాక్షులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్,ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లాడి శేఖర్,పెసరు స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట



ఎలిగేడు,ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎప్పుడు గుండెల్లో పెట్టుకుంటుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. శివపల్లె తన స్వగృహంలో కాంగ్రెస్ సభ్యత్వం తీసుకొని మరణించిన సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన జాతరగొండ రజిత ఒడేలు విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ పక్షాన రెండు లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఐత్రాజ్పల్లి గ్రామానికి చెందిన తుంటి బిరయ్య కాంగ్రెస్ సభ్యత్వం తీసుకొని మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు రెండు లక్షల చెక్కును అందజేశారు. మరణించిన కుటుంబాల పిల్లలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్‌పూర్ మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి,అంతటి అన్నయ్యగౌడ్, ప్రకాష్‌రావు, దామోదర్‌రావు, సాయిల్ మహేందర్, చిలుక సతీష్,వెంకన్న,రాజిరెడ్డిలతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలిగేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన నేషనల్ టీం



ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్ టీం సుమ మంగళ వారాల్లో రెండు రోజులు ఆస్పత్రి పనితీరు ప్రజలకు అందుతున్న వైద్యం ఆస్పత్రిలో పరిసరాల పరిశుభ్రత రికార్డులు రిజిస్టర్ లను పరిశీలించారు. ఆస్పత్రి నిర్వహణ తీరును ఏఎన్ఎం ఆశల పనితీరు రిజిస్టర్ లను పరిశీలించారు. ఆస్పత్రుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.అందరి సహకారంతో ఆస్పత్రి పర్యవేక్షణ ప్రజలకు వైద్యాన్ని అందిస్తున్నట్లు వైద్యాధికారి నిస్సిక్రిస్టానా టీం సభ్యులకు వివరించారు. నేషనల్ టీం సభ్యులు డాక్టర్ పల్లవి అన్నారావు,కృతిమన్ మహంతి ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

## తెలుకుంట పాఠశాల సందర్శించిన డీఈవో మాధవి



జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలో మంగళవారం రోజున జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో డిఇఒ మాధవి పాల్గొని తరగతి గదులను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు తగు సలహాలు,సూచనలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవతరగతి పరీక్షల్లో టెన్ జిపిఏ సాధి చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రవీందర్,ఆర్పీలు ఎం.శ్రీనివాస్, వి.త్రివేణి,కె.రాజు, ప్రధానో పాధ్యాయులు పి.ముత్యంరావు, జి.అనంతరెడ్డి, ఎ.కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సిఆర్పీలు తిరుమల,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సంఘాల యూనిట్ల సందర్శన



జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యురాళ్లు సెర్ప్ బ్యాంక్ లింకేజీ,ఎస్ఎన్ ద్వారా రుణాలు తీసుకొని జగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసుకున్న వివిధ ఆదాయాభివృద్ధి కార్యక్రమాల యూనిట్లను జిల్లా టిసెర్ప్ ఎపిడి సుధీర్‌కుమార్ సందర్శించడం జరిగింది.మహిళ సంఘాల సభ్యులు రుణాలు తీసుకొని మంచి ఆదాయాభివృద్ధి యూనిట్లను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకొని ఆదర్శంగా నిలుస్తున్నారని ఇంకా యూనిట్లను విస్తరించుకొనేందుకు ప్రభుత్వ సంస్థల ద్వారా రుణాలు అందివ్వడం జరుగుతుందని అన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో బ్యాంక్ లింకేజీ రుణాలకు సంబంధించి ఇప్పటికే 98 శాతం ప్రగతి సాధించినది అని అలాగే రుణాల చెల్లింపులో 99 శాతంతో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్నదని ఇందుకు కృషి చేస్తున్న సెర్ప్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పట్టణంలో వివిధ యూనిట్లసెల్ పాయింట్,మెన్స్ వేర్,లేడీస్‌వేర్ ,మినీ ఆయిల్ మిల్,టి.స్నాక్ పాయింట్,ఫర్నిచర్ తయారీ షాపు తదితర యూనిట్స్‌ని సందర్శించి వారి ఆదాయాఅభివృద్ధి వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఎపియం గంగాధర్,సిసి పి.విద్యాసాగర్,విఓఎ మమత,విఓ అధ్యక్షురాలు వి.లత,ఆయా యూనిట్ల మహిళా సభ్యురాళ్లు ఉన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదువాలి

### విద్యార్థులు టీచర్లు సూచించిన మార్గంలో నడిచి ఉన్నతంగా ఎదగాలి

### ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి




జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

విద్యార్థులు ఉపాధ్యాయులు సూచించిన మార్గంలో నడుస్తూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డి అన్నారు.విద్య చాలా కీలకమైందని ఉత్తమ జీవితాన్ని అందించేందుకు పునాది వేస్తుందని తద్వారా స్నేహ పూర్వకమైన జీవితాన్ని కొనసాగించవచ్చని నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాలలోని శివవీధి,కృష్ణనగర్‌లోని ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్లో పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా నరేందర్‌రెడ్డి హాజరయ్యారు.సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థులు ప్రదర్శించిన హైలో హైలెట్స్ సరే మధు,మాధవ కృష్ణ,స్నేహం కావాలి.మన స్నేహం బంధం కొనసాగించాలని సాగను చూడతరమా నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ బోనాల పండుగ

గొల్లపల్లి,ప్రభాతవార్త :



మండల కేంద్రంలో మంగళవారం గ్రామ దేవత ఎల్లమ్మ బోనాల పండుగను బాబు జగ్జీవన్ రామ్ మాదిగ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు డప్పు చప్పుళ్లతో ఎల్లమ్మ ఆలయం వద్దకు బోనాలతో ఊరేగింపుగా వచ్చారు.అనంతరం మహిళలు బోనాలతో అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి నైవేద్యం సమర్పించారు.తమను సల్లంగా చూడు తల్లి అంటూ మొక్కుతున్నారు.కార్యక్రమంలో సంఘ సభ్యులు, యువతులు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## పట్టణ బిసి సెల్ అధ్యక్షులుగా చీకట్ల గంగరాజు



చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండల బిసి సెల్ అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పట్టణ బిసి సెల్ అధ్యక్షులుగా చీకట్ల గంగారాజును నియమించారు. ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్‌ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, మండల ప్రెసిడెంట్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ప్రెసిడెంట్ ముద్దం తిరుపతి గౌడ్, పట్టణ మహిళా ప్రెసిడెంట్ గుంటి స్వరూప శ్యామ్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య, కాంగ్రెస్ నాయకులు పురం రాజేశం, నిజానపురంచందు, సంబోజి సునిల్, సత్తు శ్రీనివాస్, కడారి శంకర్, రాములు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరపై నమూనా జడ్పీ సమావేశం




చొప్పదండి ప్రభాతవార్త:

యూపిఎస్ రేవెల్లి పాఠశాలలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ముల్కల కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మేడారం జాతర సందర్భంగా పర్యావరణ రహితంగా జాతర అనే అంశంపై నమూనా జడ్పీ సమావేశంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే అధికారులుగా ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, వాటిలో వాడే రసాయన రంగుల్లో కార్బియం, సీసం దాతువులు ఆరోగ్యానికి హాని చేస్తాయని ఇవి భూమిలో ఇంకిపోకుండా ఉండడమే కాకుండా భూసారాన్ని దెబ్బతీస్తాయని ప్రతి ఏడాది రెండు మిలియన్ల పక్షులు సముద్ర జీవులు, ప్లాస్టిక్ సంచల వల్లే చనిపోతున్నట్లు నిర్ధారించి ప్లాస్టిక్ వాడక నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవశ్యకతను గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి, అరుణశ్రీ, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యతో ఉజ్వల భవిష్యత్

చందుర్తి, ప్రభాతవార్త.

పాలిటెక్నిక్ విద్యతో ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని అగ్రహారం కళాశాల సీనియర్ అధ్యాపకులు శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్, దశరథంలు అన్నారు. అగ్రహారం కళాశాలలో పాలిటెక్నిక్ ప్రవేశాలు పొందాలని అగ్రహారం పాలిటెక్నిక్ అధ్యాపకులు చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో అతి తక్కువ ఖర్చుతో పాలిటెక్నిక్ చదువవచ్చని అన్నారు. పాలిటెక్నిక్ చదివిన విద్యార్థులు నేరుగా బిటెక్ రెండవ సంవత్సరంలో ప్రవేశం పొందవచ్చని అన్నారు. పాలిటెక్నిక్‌లో ప్రవేశం కోసం ఈ నెల 15వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఏప్రిల్ 22వ తేదీ వరకు అపరాధ రుసుము లేకుండా దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని, ప్రిల్ 24వ తేదీ వరకు అపరాధ రుసుముతో దరఖాస్తులు స్వీకరించడం



జరుగుతుంది. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్, వసతి సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, కల్పన పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి పత్రాన్ని అందజేసిన తహశీల్దార్



**సుల్తానాబాద్, ప్రభాతవార్త.** ఇటీవల పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు గుండెపోటుతో మృతి చెందగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిరుదు రాజమల్లుకు శ్రద్ధాంజలి ఘటించి, ఘనంగా నివాళి అర్పించారు. ప్రభుత్వ శాసన సభ నుంచి వచ్చినటువంటి శ్రద్ధాంజలి పత్రాన్ని మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సతీమణి సుశీల, బిరుదు తనయుడు కోడలు సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత రాధాకృష్ణ, స్వరూప, బిరుదు సంతోష్ కుటుంబ సభ్యులకు తహశీల్దార్ మధుసూదన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ జడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు, ప్రజలకు అవగాహన

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వ విద్యాలయం వ్యవసాయ కళాశాల పొలస  జగిత్యాల వారి ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామంలో గ్రామీణ భాగస్వామ్య విశేషణాత్మక తులనం ప్రిఫరెన్స్ ర్యాంకింగ్ కాలానుగుణ పట్టిక, సీజనల్ క్యాలెండర్ సమస్యల చెట్టు తదితర  అంశాలపై ముగ్గులతో చిత్రాలు వేసి, రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం రైతులతో కలిసి సమావేశం నిర్వహించారు. అగ్రికల్చర్ విద్యార్థులు ప్రియాంక, సంగీతారాణి, శర్వాణి, సాయి హర్షిత రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎట వెంకటేష్, గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కల్వకుంట్ల శ్రీనివాస రావు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నారాయణోజు సతీష్, గ్రామ పెద్దలు లింగారెడ్డి, కల్వకుంట్ల ప్రవీణ్ రావు, నల్లగొండమర్కంటి బాల్ చంద్రం, పల్లాటి మల్లేష్, శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు రాజం భూమరాజు, మల్లేష్, పోశయ్య, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి రిమాండ్

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** ఫోర్జరీ కేసులో గంభీరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలో 2022-23 సంవత్సరంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన సయ్యద్ మజీద్‌ను మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రాంమోహన్ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగయి ఉండి మజీద్ రికార్డులు ఫోర్జరీ చేసి ఇంటి నంబర్ 4-1-100కు అదనంగా ఇంటి నంబర్ కేటాయించి, లేనినంబర్ సృష్టించి రికార్డులు తారుమారు చేసినట్లు తెలిపారు. పైసలకు ఆశపడి కార్యదర్శి నేరపూరితమైన ఫోర్జరీ చర్యలకు పాల్పడినట్లు వివరించారు. విచారణ అనంతరం పంచాయతీ కార్యదర్శిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

## అనిల్ కుమార్ యాదవ్‌ను కలిసిన చందుర్తి మండల కాంగ్రెస్ నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త.



రాజ్య సభ సభ్యులుగా ఎన్నికైన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్‌ను చందుర్తి మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం కలిసి సన్మానించారు. చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్‌తో పాటు మండల నాయకులు హైదరాబాద్ తరలివెళ్లి అనిల్ ఉమార్ యాదవ్ కృతజ్ఞత ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం యువకుడైన అనిల్ కుమార్ యాదవ్ ను రాజ్య సభ సభ్యునిగా ఎంపిక చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతపురి బాలు, రహీం, అవారి రమేష్, గంట మల్లేశం, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదర్శ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:




గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాల 11వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ బొంది రమేష్ అధ్యక్షతన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఇప్పటివరకు పాఠశాల నుండి 23 మంది విద్యార్థులు బాసర ఐఐటీ సీట్లు సాధించారని తెలిపారు. ప్రతి సంవత్సరం పదవ తరగతి, ఇంటర్‌లో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయ బృంద సహకారంతో ఈ సంవత్సరం పాఠశాల పీఎంకి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. విద్యార్థుల ఉన్నత అభివృద్ధికి పట్టుదలతో కృషి చేస్తున్న అధ్యాపక బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు బాల ఎల్లయ్య, చంటి గంగారాం, మనోహర్‌రెడ్డి, పద్మావతి, ఎర్ర సత్య నారాయణ, వర్జున్‌నాయక్‌లతో పాటు  పాఠశాల, కళాశాల ఉపాధ్యాయ, అధ్యాపక బృందం విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు. వార్షికోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇట్టి వేడుకలలో మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోగ ఆగయ్య, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్, ప్రిన్సిపాల్ వెంకట్‌యాదవ్‌తో పాటు విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## వేములవాడ వార్త

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పట్టణంలో పారిశుద్ధ్య పనులను మంగళవారం మున్సిపల్ కమిషనర్ కట్ల వేణు మాదవ్ పరిశీలించారు. మెయిన్ రోడ్డుల వెంట చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను పడేయకుండా తగు చర్యలు తీసుకోవాలని, చెత్తను రోడ్లపై వేసే వారికి జరిమానాలు విధిస్తామని అన్నారు. మెయిన్ రోడ్డు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుద్ధ్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, శానిటరీ సూపర్ వైజర్ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## బద్ది పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని, భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

## విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మల్యాల జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఇదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ అర్షం గణేష్ పరీక్ష ఫ్యాడ్స్, పెన్నులు, ఇతర పరీక్ష సామగ్రిని పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# మేడారం జాతరతో కిటకిటలాడుతున్న వ్యాపార సంస్థలు





ఎటు చూసినా సమ్మక్క జాతర సందడి

మంథని - (ప్రభాతవార్త

రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే సమ్మక్క-సారలమ్మ మేడారం జాతర కావటంతో ప్రస్తుతం సమ్మక్క జాతర సమయం రావటంతో మంథని ప్రాంతమంతా భక్తజనంతో కిటకిట లాడుతుంది. నేటినుండి నాలుగురోజుల పాటు మేడారం జాతర జరుగనున్న నేపథ్యంలో ఆర్టీసీ బస్సులు మేడారం జాతరకు ప్రారంభంకాగా మంథని బస్టాండ్ ప్రాంతం మిని జాతరను తల పిస్తుంది. అదేవిధంగా ఎటుచూసిన మేడారం వెళ్లే భక్తుల సందడి కనిపిస్తుంది. కిరాణ దుకాణాల్లో అమ్మవార్లకు సమర్పించే బెల్లం కొనుగోళ్లతో పాటు మేకల మార్కెట్లు, కోళ్లమార్కెట్లు కిటకిట లాడుతున్నాయి. మేడారం వెళ్లే భక్తులకు బస్టాండ్ వరకు డప్పు చప్పుళ్లతో వెలుతుండటంతో బస్టాండ్ ప్రాంతమంతా భక్తుల సందడితో నిండి పోయింది. అదేవిధంగా మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, పెద్దపల్లి జిల్లా, కరీంనగర్ జిల్లా, నిజామాబాద్ జిల్లా, జగిత్యాల, సిరిసిల్లా, కరీంనగర్ జిల్లాకు చెందిన వారు మంథని డివిజన్ మీదుగానే మేడారం కు వెళ్లాల్సి ఉంటుంది. దీనితో మంథని పట్టణంలోని రహదారితో పాటు మంథని నుండి కాటారం వెళ్లే ప్రధాన రహదారి భక్తులు వెళ్లే వాహనాలతో నిండిపోయింది. అదేవిధంగా మంథని డివిజన్‌లో పలు చోట్లలో మిని మేడారం జాతరలు సాగనున్నాయి.దీనికి కోసం స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు జాతర ఏర్పాట్లు చేస్తున్నారు. వేలాది వాహనాలు మేడారం తరలివెళ్లేవి మంథని మీదుగా పోవటంతో పోలీసులు వాహనదారులకు తగు సూచనలు చేస్తున్నారు. జాతరవెళ్లే భక్తులు ప్రమాదాలకు గురికాకుండా తగు రక్షణ చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా మంథని నియోజకవర్గం నుండి మంథని, కాటారం, మహదేవపూర్, కాళేశ్వరం తదితర ప్రాంతాల్లో ఆర్టీసీ అధికారులు మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నారు. ఈసారి ప్రభుత్వం జాతరకు వెళ్లే మహిళలకు కూడ ఉచితంగా ప్రయాణం కల్పించటంతో గతంలో కన్నా అధిక సంఖ్యలో మహిళలు మేడారం జాతరకు వెళ్లే అవకాశం ఉందని దీనికి అనుగుణంగా ఆర్టీసీ అధికారులు తగు ఏర్పాట్లు చేశారు. మేడారం జాతరకు వెళ్లే భక్తులకు, ఆర్టీసీ సిబ్బందికి మంథని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంథనిలో మూడు రోజుల పాటు ఉచితంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. మేడారం జాతర సందర్భంగా మంథని ప్రాంతంలో హోటళ్లు, కిరాణ దుకాణాలు, కొబ్బరికాయల దుకాణాలు, వైన్‌షాపులు, పండ్ల దుకాణాలు కిటకిటలాడుతున్నాయి.

## ఎస్ఐ అశోక్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

ఓదెల, (ప్రభాత వార్త:

ఓదెల మండల పరిధిలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్ఐ అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపి అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ గుండేటి మధు యాదవ్, సీనియర్ నాయకులు చల్లపల్లి సురేష్ గౌడ్, చింతం మొగిళి, మార్క రవి కుమార్, యూత్ నాయకులు దాసరి కుమార్, గడ్డం శ్యామ్, మద్దూరి కుమారస్వామి, గడ్డం అజయ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట, (ప్రభాతవార్త:



స్వయం ఉపాధి రుణాలు ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం సహకార బ్యాంక్ సహకారంతో రూ. 9లక్షల 24వేల రూపాయలతో మంజూరయిన స్విఫ్ట్ కార్లను లబ్దిదారులను అందచేశారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెస్సి మైక్రో బయాలజీలో గోల్డ్ మెడల్ సాధించిన గన్ను వినయ్..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), (ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన గన్ను వినయ్‌కి ఎమ్మెస్సి మైక్రో బయాలజీలో గోల్డ్ మెడల్ సాధించారు. గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగిన చిన్ననాటి నుండి విద్యలో ముందుగా రాణించాడు. వరంగల్ జిల్లా చైతన్య డిమ్డ్ టుబి విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ మైక్రో బయాలజీలో గోల్డ్ మెడల్ సాధించారు. విద్యార్థి వినయ్‌ని భారత ప్రభుత్వ యుజిసి స్థాయి సైన్స్ అండ్ టెక్నాలజీ మాజీ కార్యదర్శి చంద్రశేఖర్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, డాక్టర్ రెడ్డిస్ ల్యాబ్ వైస్ ప్రెసిడెంట్ కళ్యాణ్ చక్రవర్తి, చైతన్య విద్యాసంస్థల చైర్మన్ పురుషోత్తమ రెడ్డి ర్యాంకు సాధించిన గన్ను వినయ్‌కి బంగారు పథకం అందించి, పట్టా అందించి, అభినందించారు. నిరుపేద కుటుంబంలో పుట్టి పెరిగిన వినయ్ చదువులో ముందంజలో ఉండడంతో జమ్మికుంట పట్టణంలోని కాకతీయ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో 9.3 గ్రేడ్ సాధించి, అనంతరం హన్మకొండ పట్టణంలో ఎస్సార్ ధృవ కళాశాలలో ఇంటర్ బైపిసి చదివారు. చైతన్య విశ్వవిద్యాలయంలో బిఎస్సి చదివిన అనంతరం పిజిలో మైక్రో బయాలజీ చదివారు. గ్రామీణ ప్రాంత విద్యార్థికి గోల్డ్ మెడల్ రావడం పట్ల హుజూరాబాద్ మండల పరిషత్ ఎంపిపి ఇరుమల్ల రాణి సురేందర్‌రెడ్డి, చెల్పూర్ గ్రామ సర్పంచ్‌లు నేరెళ్ల మహేందర్, పొలంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వినయ్ తల్లిదండ్రులు గన్ను శ్రీనివాస్, గీత, చెల్లి సోనియా వర్దినిలు హర్షం వ్యక్తం చేసారు.

## విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి



చిట్యాల, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త:

నియోజకవర్గంలో బిజెపి చేపట్టనున్న భాగ్యలక్ష్మి క్లస్టర్ నుండి సికింద్రాబాద్ వరకు బిజెపి విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్‌రెడ్డి పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య పిలుపునిచ్చారు. మంగళవారం యాత్ర గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, ప్రభాకర్‌రావు, చిట్యాల మున్సిపాలిటీ అధ్యక్షులు కూరెళ్ల శ్రీను, రూరల్ అధ్యక్షులు పొట్లపల్లి నరసింహ, ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, మల్లేష్, జిట్ట విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

....ఎస్ఎఫ్ఐ

దేవరకొండ,20ఫిబ్రవరి,(ప్రభాతవార్త:

ఇంటర్, పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్ముంపాటి శంకర్ సంబంధిత శాఖ అధికారులను కోరారు. దేవరకొండ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరగబోయే ఇంటర్,పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులకు పరీక్ష కేంద్రాలలో విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు ,చేయాలని, వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని అన్నారు.ఇంటర్ ప్రాక్టికల్స్‌లో అనేక పొరపాట్లు జరిగాయని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. పరీక్ష సమయంలో విద్యార్థులకు తాగునీరు,లైటింగ్,గాలి వెలుతురు సరిగా ఉండేలా చూడాలని, అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని,పర్యవేక్షణ లోపాలు తలెత్తకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులకు కమిటి తరుపున ఆల్‌ది బెస్ట్ తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కుంచం కావ్య, డివిజన్ అధ్యక్ష



## అన్వేష్‌రెడ్డికి చైర్మన్ పదవి ఇవ్వాలి : అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి

కేతేపల్లి, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకెట అన్వేష్‌రెడ్డికి రాష్ట్ర కార్పొరేషన్ పదవుల్లో చైర్మన్ పదవి ఇవ్వాలి అని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలు నుండి బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసి, రైతుల పక్షాన పోరాటాలు చేస్తూ ధర్నాలు రాస్తారోకోలు చేసి లాఠీ దెబ్బలు తిని, జైలుకు వెళ్ళి, బస్సు యాత్రలు పాదయాత్రలు ఎన్నో పోరాటాలు రైతుల పక్షాన రైతు సదస్సులు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కొరకు ఎంతో శ్రమించి కష్టపడిన కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డికి కార్పొరేషన్ పదవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ రైతుల పక్షాన కోరుచున్నాము.

## ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో జరుగుతున్న శీతాకాల శిబిరంలో భాగంగా వాలంటీర్లు శ్రమదానం చేసి పాఠశాల అవరణను భవనాలను శుభపరిచారు.అనంతరం వై ఆర్ జి కేర్ సంస్థ ప్రతినిధులతో కలిసి హెచ్ఐవి మరియు ఇతరత్రా అనారోగ్యాలపై గ్రామస్థులకు మరియు భక్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా॥వగ్గు సైదులు, వైఆర్‌జి కేర్ ప్రతినిధులు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## మొగులయ్యకు ఘన సన్మానం

చిట్యాల, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నకిరేకంటి మొగులయ్యకు బిజెపి చిట్యాల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల పట్టణ అధ్యక్షులు కూరెళ్ళ శ్రీను, నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, ఈదుల మల్లేశం, జిట్ట విష్ణు, తదితరులు ఉన్నారు.

## 13 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)

మిర్యాలగూడ మండలం అలగడప గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 13 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టుబడ్డాయి. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ సతీష్, సివిల్‌సప్లయ్ అర్ఐ సురేందర్‌సింగ్ తెలిపిన వివరాల ప్రకారం..అదే గ్రామానికి చెందిన జిల్లా బిక్షం అనే వ్యక్తి తక్కువ ధరకు రేషన్ బియ్యం కొని అధిక ధరలకు ఇతరులకు విక్రయిస్తున్నట్లు గుర్తించి దాడులు చేయగా ఇంట్లో దాచి ఉంచిన 13 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టుబడినట్లు వారు పేర్కొన్నారు.



## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

తుంగతుర్తి, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):

మండల పరిషత్ ప్రాథమిక వెంపటిలో స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా తమదైన పాత్ర పోషించి అలరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా ఇండ్ల సృజన, మండల విద్యాధికారిగా రామనబోయిన ప్రవస్తి, మండల రెవిన్యూ ఆఫీసర్‌గా గౌడ్ చర్ల ప్రణతి, జిల్లా విద్యాధికారిగా రేగటి ఉషశ్రీ, జిల్లా పరిషత్ చైర్మన్‌గా సిరివి భావన, జిల్లా కలెక్టర్ గౌడిచర్ల ఆరాధ్య డిప్యూటీ కలెక్టర్ గుగులోతు జ్ఞానేశ్వరీ, విద్యాశాఖ మంత్రిగా జెక్కి, సహరి, ముఖ్యమంత్రిగా గుండ్ల అకిత్‌గౌడ్ పాత్రలను పోషించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ నుండి ఉన్నత లక్ష్యాలు ఎంచుకుని ఎదగాలన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉద్యోగాలు సంపాదించి ప్రజలకు సేవా చేయాలని ఎన్ని ఇబ్బందులు ఎదురైన ఇష్టంతో కష్టమైన సరే భవిష్యత్తులో వివిధ రంగాలలో విద్యార్థులు ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి, గురువులకు ఉన్నత పేరు తీసుకరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయబృందం భీవనపల్లి శ్రీనివాస్, పాలకుర్తి ఎల్లయ్య, పాలకూర జ్యోతి, మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు,, రమాదేవి, మంజులను పాల్గొన్నారు.



## బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా సరిత

మిర్యాలగూడ, ఫిబ్రవర 20 (ప్రభాతవార్త)



బిజెపి మహిళా మోర్చా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన కొండేటి సరితాశేఖర్ ఎన్ని కయ్యారు. మంగళవారం సరిత స్థానికంగా అమె మా ట్లాడుతూ కష్టపడే కార్యకర్తలకు పార్టీ పదవుల్లో గుర్తిం పు లభిస్తుందన్నారు. రాష్ట్ర కమిటికి ఎన్నికావడం ద్వారా బాధ్యత పెరిగిందని, కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

## తెలంగాణ సాయుధపోరాట యోధుడు

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)

తెలంగాణ సాయుధ పోరాట యోదుడు,నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి స్ఫూర్తిని కొనసాగించాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం నంద్యాల వర్ధంతిని పురస్కరించుకొని అయన మనవరాళ్ల డాక్టర్ చరిత, డాక్టర్ సృజనలు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ పేద ప్రజల కోసం అహర్నిశలు పోరాడిన గొప్ప నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి అని, అయన ఆశయాలు కొనసాగిస్తున్న కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల వేణుధర్‌రెడ్డి, నంద్యాల కృపాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి

పెద్దవూర, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):



మండలంలోని గర్నెకుంట గ్రామానికి చెందిన వ్యక్తి చిట్టిమల్ల శ్రీను విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 19వ తేదీన సాయంత్రం 4గంటల సమయంలో గ్రామ శివారులో తనకు గల భూమిలో బోర్ మోటార్ పని చేయకపోవడంతో కొద్ది దూరంలో గల ట్రాన్స్ ఫార్మర్ ఫ్యూజ్ కొట్టేసిందని చూసి, ఫ్యూజ్ వేయుటకు గాను ట్రాన్స్ ఫార్మర్‌ను ఆఫ్ చేసి పైకి ఎక్కినాడు. కానీ ట్రాన్స్ ఫార్మర్ సరిగా ఆఫ్ కాకపోవడంతో సదరు శ్రీనుకు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి కింద పడటం జరిగింది. మృతుడి భార్య జయమ్మ గమనించి అతని ఆటోలో ఆసుప త్రికి తరలిస్తుండగా నిన్నటి సాయంత్రం 4.30గంటల సమయంలో మార్గమధ్యలో చనిపోయాడని తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం కలరు. మృతుడి భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ జీ.ఆనందాయేగే తెలిపారు.

## దాన్య నాయక్ కుటుంబాన్ని పరామర్శించి మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



పెద్దవూర, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):

పెద్దవూర మండలం, నీమానాయక్ తండా గ్రామానికి చెందిన కిచ్చసాద్ మఠం ప్రధాన అర్చకులు రమావత్ దాన్యనాయక్ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడం వలన నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జటావత్ రవినాయక్, శివాజీనాయక్, శ్రీకర్‌నాయక్, ఆంగోతు గోపినాయక్, లక్ష్మణ్‌నాయక్, మునినాయక్, రమావత్ నిరంజన్, లక్ష్మణ్‌నాయక్, నగేష్‌రావు, రమేష్, గోపినాయక్, సేవ్యనాయక్, బాలు నాయక్, రంగా తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని దర్శనానికి వెళ్లిన భక్తులు

పెన్‌పహాడ్,20ఫిబ్రవరి,(ప్రభాతవార్త):



ఇటీవల కేంద్రం ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రారంభించిన ఆయోధ్య శ్రీరాముడి దేవాలయాన్ని దర్శించడానికి మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మధు ఆధ్వర్యంలో శ్రీరాముని భక్తులు మంగళవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఆయోధ్య రాముని పునఃనిర్మాణ దేవాలయాన్ని దర్శించడానికి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు ఉచిత రైతు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారని తెలిపారు. గ్రామంనుండి భక్తులు తరలి వెళుతున్నట్లు వెళుతున్నట్లు, భక్తులకోసం అయోధ్యలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంకటేశ్వర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు మామిడి శ్రీనివాస్, భక్తులు మామిడి రామనరసయ్య, చెనగాని సతీష్,మామిడి వెంకన్న, మామిడి నారాయణ, లొడంగి నాగరాజు, మామిడి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## బొంతుగుల కురుమ సంఘం ఎన్నిక

రాజాపేట,ఫిబ్రవరి20, (ప్రభాతవార్త):



రాజాపేట మండల కురుమ హడాక్ కమిటీ ఆధ్వర్యంలో బొందుగుల గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. మంగళవారం వివరాలు చెప్పారు. అధ్యక్షునిగా మావు భాస్కర్, ఉపాధ్యక్షులుగా బాల్ద కరుణాకర్, గవ్వల బాలయ్యలను ఎన్నుకున్నారు. కమిటీకి సహకరించిన కురుమ కుల పెద్దలకు కన్వీనర్ వస్పరి సుధాకర్, కో కన్వీనర్ గొర బక్కయ్య తదితరులు కృతజ్ఞతలు చెప్పారు.

## అక్రమంగా తరలిస్తున్న అవులు పట్టివేత



మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)

మూగజీవాలను డిసిఎం లారీలో కుక్కి అక్రమంగా తరలిస్తుండగా మంగళవారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. రూరల్ ఎస్ఐ సతీష్‌వర్మ తెలిపిన వివరాల ప్రకారం..మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామ సమీపంలో వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఒక డిసిఎం లారీలో పదుల సంఖ్యలో మూగ జీవాలైన అవులు ఉన్నాయని, వాటిని అక్రమంగా కబేలానికి తరలిస్తున్నట్లు గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## గాయాపడిన గీతాకార్మికునికి ఆర్థిక చేయూత

వలిగొండ,ఫిబ్రవరి20, (ప్రభాతవార్త):

మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన వరకాల స్వామి గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు నుండి జారి పడి తీవ్ర గాయాలు కాగా గీతా కార్మిక సహకార సంఘం నిధుల నుండి వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా రూ.15వేలను మంగళవారం బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి యాదయ్య బాధితునికి అందించారు. ఈ కార్యక్రమంలో గీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య, వలుసం స్వామి, వరకాల వెంకటేశం, దశరత, గుండు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో సిరిపోషణ పైలెట్ ప్రాజెక్ట్

## - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేక చొరవ
## - బాలింతలు, గర్బిణీలు, ఆరెళ్లలోపు పిల్లలకు రాగిలడ్డులు
## - పోషక లోపంతో వచ్చే వ్యాధులు దూరం
## - అంగన్‌వాడీ కేంద్రాల్లో వారానికి ఒకసారి లడ్డూలు


చిన్నారులకు అందిస్తున్న వాకాటి కరుణ, అనురాగ్ జయంతి (ఫైల్ ఫోటో)

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** రాగులు శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తాయి...ఈ చిరుదాన్యం అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగజేస్తాయి. రాగిపిండితో లడ్డూలు తదితర అనేక వంటకాలను తయారు చేసుకోవచ్చు. పిల్లల ఎదుగుదలకు, గర్బిణీలు, మహిళలు దృడంగా ఉండడానికి రాగి లడ్డూలు బాగా ఉపయోగపడుతాయి. ఈ లడ్డూలు తినడంతో పోషక లోపంతో వచ్చే వ్యాధులు దూరం కానున్నాయి. పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు జిల్లాలో ప్రయోగాత్మకంగా చేపట్టిన సిరిపోషణ కార్యక్రమం జిల్లాలో కొనసాగుతుంది. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో వారానికి ఒకసారి రాగిలడ్డూలను తయారు చేసి బాలింతలు, గర్బిణీలకు, చిన్నారులకు అందిస్తున్నారు. ఆరు సంవత్సరాల లోపు విద్యార్థులు, బాలింతలు, గర్బిణీలకు ఈ ఫిబ్రవరి మాసంలో వారానికి ఒకసారి రాగి లడ్డూల పంపిణీ కార్యక్రమాన్ని ఇటీవల జిల్లాలోని ముస్తాబాద్ మండలంలో రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ ప్రారంబించారు. ఆరోగ్య రంగంలో తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో ఉన్నప్పటికి పోషకాహార లోపంతో మహిళలు, పిల్లలు బాదపడుతున్నారు. రాష్ట్రంలో 40 శాతం మహిళలు రక్తహీనతతో బాదపడుతున్నారు. 30 శాతం పిల్లలలో వయసుకు తగిన బరువు, ఎత్తు పెరగడం లేదని గుర్తించారు. ఈ నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేక చొరవతో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సిరిపోషణ పైలెట్ ప్రాజెక్ట్ ద్వారా గర్బిణీలు, బాలింతలు, ఆరేళ్లలోపు పిల్లలకు వారానికి ఒకసారి రాగి లడ్డులు, రాగి జావ, మొలకెత్తిన విత్తనాలు, మల్టీ మిల్లెట్ లడ్డు అందించడం ద్వారా పోషకాహార లోపంతో వచ్చే వ్యాధులను దూరంగా పెట్టవచ్చని జిల్లాలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంతో ప్రజలకు మిల్లెట్‌ల ప్రాదాన్యతపై అవగాహన పెరుగునుంది. వారానికి ఒకటి చొప్పున లబ్దిదారులకు లడ్డూలను పంపిణీ చేస్తున్నారు. జిల్లాలోని 587 అంగన్‌వాడీ కేంద్రాల్లోని 3979 మది గర్బిణీలు, బాలింతలు, 16,257 మంది విద్యార్థులకు అందిస్తున్నారు. ఈ లడ్డూలతో పోషకాహార లోపంతో వచ్చే వ్యాధులను దూరం చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఒక్కో లడ్డూకు ప్రభుత్వం 6 రూపాయలను అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం చెల్లిస్తుంది.

**జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో లడ్డూలు పంపిణీ.. జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం**



జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేక చొరవతో జిల్లాలో అంగన్‌వాడి కేంద్రాల్లో రాగి లడ్డూలు అందిస్తున్నాం. ఈ ఫిబ్రవరి మాసంలో ప్రతి శనివారం అంగన్‌వాడి కేంద్రాల్లో గర్బిణీలు, బాలింతలు, విద్యార్థులకు ఈ లడ్డూలు పంపిణీ చేస్తున్నాం. లడ్డూల పంపిణీతో పోషకాహార లోపం దూరమవుతుంది. మంచి పలితాలు కనిపిస్తున్నాయి.

**రక్తహీనత, లోపపోషణ నివారించవచ్చు.. సిడిపిఓ అలేఖ్య పటేల్**



రాగి లడ్డూల పంపిణీతో చిన్నారులు, గర్బిణీలు, బాలింతలలో రక్తహీనత, లోపపోషణ నివారించవచ్చు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఇప్పటికే రాగి లడ్డూలు పంపిణీ చేయడం జరుగుతుంది. అంగన్‌వాడి కేంద్రాలకు ఒక్కో లడ్డూకు ఆరు రూపాయల చొప్పున చెల్లిస్తున్నాం. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. ప్రతి శనివారం అంగన్‌వాడీ కేంద్రాలలో లబ్దిదారులకు అందిస్తున్నాం.

# ప్యూరిఫైడ్ ఓటరు జాబితాను తయారు చేయాలి


## - అదనపు కలెక్టర్ బిఎస్ లత



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్యూరిఫైడ్ ఓటరు జాబితాను తయారు చేయాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు. మంగళవారం రోజున ఐడివోసి సమావేశ మందిరంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా స్టేక్ హోల్డర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారదర్శకమైన ఖచ్చితమయిన, శుద్ధమైన ఓటరు జాబితా తయారు చేయాలని అన్నారు. ఇకముందు జరిగే ఎన్నికలకు ఓటరు జాబితా కీలకమని అన్నారు. ప్రముఖులు, ముఖ్యుల పేర్లు తప్పిపోకుండా చూడాలని, అర్హత కలిగిన వారినిఓటరుగా నమోదు చేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ రిసోర్స్ పర్సన్‌లు ఇంటింటికి వెళ్లి పరిశీలించాలని, మరణించిన వారి పేర్లను తొలగించాలని, 18 ఏళ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలని, శాశ్వతంగా వెళ్లిపోయిన వారి పేర్లను నిబంధన ప్రకారం తొలగించాలని సూచించారు. అంతకుముందు స్వీప్ నోడల్ అధికారి లక్ష్మినారాయణ మాట్లాడుతూ అన్ని శాఖల సహకారంతో ఓటరు జాబితాలో ప్యూరిఫైడ్‌గా నిర్వహించాలని అన్నారు. కళాశాలలో, వివిధ విద్యాలయాల్లో అర్హత కలిగిన వారి పేర్లను ఓటరుగా నమోదు చేయాలని అన్నారు. బూత్‌స్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. కాలేజి అంబాజిడర్లు పేర్లను ప్రతిపాదించాలని, అట్టి జాబితాలను రెండు రోజుల్లో పంపించాలని తెలిపారు. ఈ సమావేశంలో కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను
# పరిశీలించిన అదనపు కలెక్టర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** జిల్లాలో నిర్వహించే శ్రీ సమ్మక్క సారలమ్మల జాతర పనులను పరిశీలించామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విజయవంతంగా జాతర నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ తెలిపారు. మంగళవారం రామగుండంలోని గోదావరి నది ప్రాంగణంలో చేసిన జాతర ఏర్పాట్లను, అంతర్గాం మండలంలోని గోలివాడలో చేసిన జాతర ఏర్పాట్లను అదనపు కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని, జాతర సమయంలో నది లోపలికి వెళ్లకుండా ఏర్పాట్లు చేయాలని, గత ఈతగాళ్లు అందుబాటులో ఉంచుకోవాలని, జాతర సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.



# విద్యార్థులు బ్రాండ్ అంబాసిడర్లుగా తయారు కావాలి

## - అత్యుత్తమ ఫలితాలతో ప్రభుత్వ కళాశాలకు మంచి పేరు తేవాలి
## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీం నగర్ టౌన్, ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి బ్రాండ్ అంబాసిడర్లుగా తయారు కావాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్‌లోని బాలికల జూనియర్ కళాశాలలో జరిగిన వార్షికోత్సవానికి కలెక్టర్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు సెల్ ఫోన్‌లకు దూరంగా ఉంటూ కష్టపడి చదువుకొని మంచి ఫలితాలు ఆధించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కళాశాలలో అడ్మిషన్లు సైతం పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ఫలితాలు సాధించాలని చెప్పారు. తల్లిదండ్రులు, గురువుల నమ్మకాన్ని వమ్ము చేయవద్దని సూచించారు. క్రీడల్లో ప్రతిభ చూపిన వారికి కలెక్టర్ బహుమతులు అందజేశారు. చదువులో రాణిస్తున్న పలువురు విద్యార్థులకు మలబార్ గోల్డ్ డైమండ్స్ కంపెనీ తరపున స్కాలర్షిపులు కలెక్టర్ పంపిణీ చేశారు. డిఐఈఓ జి.జగన్మోహన్‌రెడ్డి, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే.రవీందర్‌రెడ్డి, కరీంనగర్ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ సత్యవర్ధన్‌రావు, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఇన్చార్జి షరీఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగిన
# మన మూలాలను మరవద్దు

## - విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాదించాలి
## - జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్



**మంథని రూరల్ - ప్రభాతవార్త:** జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా మన మూలాలను ఎవరూ మరిచిపోవద్దని విద్య ద్వార కుటుంబాల స్థితిగతులు జీవనవిధానం మెరుగుపడుతుందని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటి సాధనకోసం కృషిచేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్‌ఖాన్ అన్నారు. మంగళవారం మంథని మండలం నాగారం గ్రామంలో ఆయన పౌర పఠన మందరాన్ని ఆయన అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ కుటుంబ జీవనవిదానాన్ని విద్య మారుస్తుందన్నారు. గ్రామంలో ఒక వ్యక్తి ఉన్నత స్థాయిలో ఉంటే సమాజంలో చాలా మందికి స్పూర్తి అవుతాడని అదేవిధంగా తన కుటుంబం స్తితిగతులు మారుతాయన్నారు. ప్రతి ఒక్కరు చదువుకోవటానికి వీలుగా సమానమైన అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అదేవిధంగా విద్యార్థులు తమకు అందుబాటులో ఉండే వనరులను సద్వినియోగం చేసుకుంటూ నిర్దేశిత లక్ష్యాల సాదనకు కృషిచేయాలని సూచించారు. విద్యార్థులు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవటం చాలా ముఖ్యమన్నారు. ముఖ్యమైన సమయంలో తప్పుడునిర్ణయాలు తీసుకుంటే జీవితం సంపూర్ణంగా మారిపోయే ప్రమాదం ఉందన్నారు. నాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన పౌర పఠనాలయాన్ని గ్రామంలోని నిరుద్యోగ యువతీ, యువకులు, విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అనేక ఉద్యోగఖాళీలను భర్తీ చేస్తుందని పోటీపరీక్షలకు ఉపయోగ పడే పుస్తకాలు అందుబాటులో ఉంచుతామని ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, ఎంపిడివో కె. శ్రీనివాస్, ప్రత్యేక అధికారి జనార్దన్, మాజీ సర్పంచ్‌లు బూడిద మల్లేశ్, రాంరాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పబ్లిక్ పరీక్షలను నిర్వహించాలి

## - అదనపు కలెక్టర్ జివి.శ్యాం ప్రసాద్ లాల్
## - ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఇంటర్, 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జివి. శ్యాంప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇంటర్ పరీక్షలు ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు, 10వ తరగతి పరీక్షలు ఉదయం 9.30గంటల నుంచి 12.30 వరకు నిర్వహించడం జరుగుతుందని, మార్చి 26, 28 తేదీలలో నిర్వహించే సైన్స్ పరీక్ష ఫిజిక్స్, బయాలజీ పరీక్షలు 2 రోజులు ఉదయం 9.30 నుంచి 11గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణ, స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈసమావేశంలో రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, ఎసిపిలు ఎం.రమేష్, జి.క్రిష్ణ, సిఐ క్రిష్ణ, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, ఆర్టీసీ, విద్యుత్, పంచాయతీ, మున్సిపల్, పోస్టల్, ట్రెజరీ, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.